


## సీతారాముల కళ్యాణ తలంబ్రాల కోసం బుకింగ్ చేసుకోవాలి

**బుకింగ్‌కు ఈనెల 31 చివరి తేదీ**

కోదాడ, మార్చి 6, ప్రభాతవార్త

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 07, మార్చి 2026 16 పేజీలు



# రహదారులకు రూ.130 కోట్లు

## విడుదల చేస్తూ ఉత్తర్వులు

2 లో..

**డబుల్ రోడ్ల నిర్మాణానికి సర్కార్ గ్రీన్ సిగ్నల్**

**ఫలించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృషి**

**హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో రహదారులకు కలగనున్న మహర్దశ**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

హుజూర్ నగర్ , కోదాడ నియోజక వర్గాల రహదారులకు మహర్దశ పట్టింది. సింగిల్ రహదారులుగా ఉన్న 49 కిలో మీటర్ల రహదారిని డబుల్ రోడ్లుగా చేసేందుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు పట్టుబట్టి సింగిల్ లైన్ రోడ్లను ను డబుల్ లైన్ రోడ్లు గా మార్చేందుకు చేసిన కృషి ఫలించింది. ఇందుకు గాను పాలనా పరమైన అనుమతులతో పాటు ప్రభుత్వం ఏక కాలంలో మేజర్ డిస్ట్రిక్ రోడ్ ప్లాన్ (ఎం డి ఆర్) కింద 130 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలో రూ.62 కోట్లతో 26.50 కిలోమీటర్ల పొడవున డబల్ రోడ్డు మంజూరు పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తద్వారా ఈ నియోజకవర్గంలో 15 గ్రామాలకు ప్రయాణ సౌకర్యం సులువుగా



## చెత్త లేని గ్రామాలుగా ..

# తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి..
- మండలంలో సుడిగాలి పర్యటన.....
- విద్యార్థులతో కలిసి భోజనం...
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలన......
- అంగన్వాడి కేంద్రంలో చిన్నారికి అన్నప్రాసన చేసిన జిల్లా కలెక్టర్...
- పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఒత్తిడి గురి కావద్దు.....



2 లో..

బొమ్మలరామారం మార్చ్ 6 ప్రభాతవార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలంలోని నాగినేనిపల్లి మైసిరెడ్డి పల్లి మల్యాల గ్రామాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యటించారు. నాగినేనిపల్లి గ్రామంలో వాడల్లో పరిశుభ్రత పై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని 99 ప్రగతి పాలన పరిశుభ్రతపై

# 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయాలి

**నల్గొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపు**

నల్గొండ టౌన్ ఫిబ్రవరి 06, ప్రభాతవార్త: ప్రజా ప్రతినిధులు, అధికారులందరి సమన్వయం, సహ కారంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించారు. పేదవారికి ప్రత్యేక వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి 31 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకరోజు ఆరు రకాల ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గాను నిపుణులైన డాక్టర్స్ ను పిలిపించడం జరిగిందని, ముఖ్యంగా డెంటల్, ఓబీజీ, ఆర్థో, ఆప్తమాలజీ, పీడియాట్రిషన్ డాక్టర్ల చేత వైద్య పరీక్షలు నిర్వహించడమే



2 లో..

## రహదారులకు రూ. 130 కోట్లు

### మొదటి పేజీ తరువాయి..

మారనుంది. అదేవిధంగాకోదాడ నియోజకవర్గ పరిధిలో రూ.68 కోట్లతో 22.60 కిలోమీటర్ల పొడవున డబల్ రోడ్డు ఏర్పాటుకు పాలనా పరమైన అనుమతులు లభించాయి. తద్వారా నియోజకవర్గంలోని 9 గ్రామాలకు రాక పోకలు సులువు కానున్నాయి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజురనగర్, కోదాడ నియోజకవర్గాల పరిధి లోని సుమారు 49.10 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ రోడ్డును డబల్ లైన్ రోడ్డుగా మార్చేందుకు మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్ ప్లాన్ నిధుల ద్వారా రూ.130 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నుండి మార్చి 5 న ఉత్తర్వులు జారీ చేసింది. హుజూర్ నగర్ నియోజకవర్గంలో రూ.32 కోట్లతో చింతలపాలెం నుండి కిస్టాపురం వరకు 9.20 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో చింతలపాలెం, శోభనాద్రిగూడెం, అడ్లూరు, తమ్మారం, కొత్తూరు, కిస్టాపురం గ్రామ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. అదేవిధంగా రామలక్ష్మీపురం నుండి హుజూర్ నగర్ బైపాస్ రోడ్డు వరకు 3.80 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో రామలక్ష్మి పురం, యర్రారం, హుజూర్ నగర్ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. రూ.30 కోట్లతో అమరవరం నుండి కొత్త తండ వరకు 5.50 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీంతో అమరవరం, అంజలిపురం తండ, కొత్తతండ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. గుడుగుంట్ల పాలెం నుండి ఎల్లాపురం వరకు 8.00 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీంతో గుడుగుంట్ల పాలెం, మూసిఒడ్డు సింగారం, ఎల్లాపురం గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. కోదాడ నియోజకవర్గం పరిధిలో రూ.30 కోట్లతో కోదాడ నుండి అనంతగిరి వరకు 6.60 కిలోమీటర్ల మేర ఏడు మీటర్ల నుండి పది మీటర్ల మేర వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో కోదాడ, ఖానాపురం, అనంతగిరి గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. రూ.24 కోట్లతో జాతీయ రహదారి 9 నుండి నేలమర్రి వరకు 10.00 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీంతో తాడ్వాయి తండ, తాడ్వాయి, వెంకట్రాంపురం, నేలమర్రి గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. అదే విధంగా రూ.14 కోట్లతో కాపుగల్లు నుండి దోరకుంట వరకు 6.00 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. కాపుగల్లు, దోరకుంట ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. ఇదే విషయమై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ తక్షణమే టెండర్లు పిలిచి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. రెండు నియోజకవర్గాల్లో రహదారులకు మహర్దశ కలగనుంది. డబుల్ రోడ్డు నిర్మాణంతో రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. ప్రయాణికుల ఇబ్బందులు తొలగనున్నాయి. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు టెండర్లు పిలిచే పనిలో నిమగ్నం కానున్నారు. రెండు నియోజకవర్గాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి.

## చెత్త లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలి

### మొదటి పేజీ తరువాయి..

గ్రామ నాయకులు కలిసికట్టుగా శుభ్రం చేసే విధంగా చూసుకోవాలని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి పై ఆయన పరిశీలించారు... అలాగే మైసిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. గ్రామంలో, పరిశుభ్రత కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామం లో మురికి కాలువలను శుభ్రం చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రత, పారిశుద్ధ్యం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అందరూ గ్రామాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి విజయవంతం చేయాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. వివిధ దశలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండగ వరకు గృహ ప్రవేశాలు చేయాలని లబ్దిదారులకు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మరియు అంగన్ వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని, విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ, ఏ ఏ తరగతి చదువుతున్నారని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి రోజు ఎంత మంది పిల్లలు వస్తున్నారని, ఈ రోజు ఎంత మంది పిల్లలు వచ్చారని అడిగి తెలుసుకున్నారు. అందులో గర్భిణి స్త్రీ లు, బాలింతలు కూడా ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు గర్భిణి స్త్రీలు అంగన్వాడి కేంద్రానికి వచ్చి ఫుడ్ తింటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు ప్రతినెల చెకప్ చేయించుకుంటున్నారా అని తెలుసుకున్నారు.. అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారికి కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నప్రాసన చేశారు... మల్యాల గ్రామంలో ఉన్న కేజీబీవీ స్కూల్ ను ఆయన సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించి వారితో భోజనం చేసి పరీక్షా సమయంలో విద్యార్థులు ఒత్తిడి గురికావొద్దని పట్టుదలతో చదువుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు మంచి ఫలితాలు వస్తే పాఠశాలతో పాటు భవిష్యత్తు కార్యాచరణకు విద్యార్థులకు 10వ తరగతి మార్కులు ఉపయోగపడతాయని ఆయన అన్నారు... ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ. తాసిల్దార్ శ్రీనివాస్. హౌసింగ్ పీడీ శ్రీరాములు.. సర్పంచులు బట్కేరు జ్యోతి బీరప్ప. రామిడి రామిరెడ్డి. దొమ్మాట రమాదేవి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు.. సంబంధిత అధికారులు పాల్గొన్నారు...

## 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

తదుపరి వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. రోగులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ప్రత్యేకంగా ఒక ఐడి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని, దాని ఆధారంగా వైద్య సేవలు అందించడంతోపాటు, భవిష్యత్తులో కూడా వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రతిరోజు రెండు, మూడు పీహెచ్సీలను కవర్ చేస్తూ ఇలా అన్సిపీ హెచ్ సిలను కవర్ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, అంతేకాక ఫైళ్ల పరిష్కారం కూడా చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి సమన్వయంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆప్తమాలజీ, ఆర్తో, డెంటల్, ఇతర కౌంటర్ల తోపాటు, రిజిస్ట్రేషన్ కౌంటర్ ను పరిశీలించి రోగులతో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలను విని తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి డాక్టర్లను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ నేత నరసింహారావు, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, లైన్ వాడ యుపీహెచ్ సి డాక్టర్ ఇస్టేయార్, లైన్ వాడ కార్పొరేటర్ మహమ్మద్ ఖాజా సమయుద్దిన్ నదీమ్, డాక్టర్లు తదితరులు ఉన్నారు.

## సీతారాముల కళ్యాణ తలంబ్రాల కోసం బుకింగ్ చేసుకోవాలి

### మొదటి పేజీ తరువాయి..

భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలను పొందేందుకు తెలంగాణ ఆర్టీసీ చేపడుతున్న కళ్యాణ తలంబ్రాల బుకింగ్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కోదాడ బస్ డిపో లో సీతారాముల కళ్యాణ తలంబ్రాల పోస్టర్ను ఆయన



ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 27న శ్రీరామనవమి అనంతరం స్వామివారి కళ్యాణ తలంబ్రాలను బుకింగ్ చేసుకున్న వారికి ఆర్టీసీ సిబ్బంది ఇంటికి తలంబ్రాల ప్యాకెట్లు అందిస్తామన్నారు. ఇందు కోసం రూ 151 తో బుకింగ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్గో మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ నాగేశ్వరరావు తోపాటు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. భద్రాద్రి తలంబ్రాల కోసం బుకింగ్ చేసుకోవాల్సిన వారు 9666931799, 9154298693 నెంబర్లను సంప్రదించ చాలన్నారు.



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మార్చి 6 ప్రభాతవార్త**

అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . శుక్రవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన పనులను సమగ్ర ప్రణాళికతో అమలు చేసి లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, వైద్య ఆరోగ్య సేవల విస్తరణ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం తదితర కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కోతులు, వీధి కుక్కల సమస్యలను నియంత్రించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ను ఆదేశించారు. ఈ సమస్యల పరిష్కారానికి 24 గంటల కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ టాక్స్ వసూళ్లను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ప్రతిరోజూ నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు యూరియా ఎరువుల సమర్థ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు బాల్య వివాహాలు బ్రతుకు ఆగం కార్యక్రమం కింద విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. మహిళా సాధికారత దిశగా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, మొక్కలు నాటడం, స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాల మంజూరు, ప్రతి మహిళను స్వయం సహాయక సంఘ సభ్యురాలిగా చేర్చే కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలన్నింటినీ సమర్థవంతంగా అమలు చేయడానికి సంబంధిత శాఖల అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమాల అమలును జిల్లా స్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తామని, అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పాల్గొని ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికను విజయవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

## జూలూరుపాడు పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ అంకిత్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 6**

మండల కేంద్రమైన జూలూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పంచాయతీ కార్యాలయంతో పాటు పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం గురించి పరిశీలన చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం మార్చి 6 నుంచి 10 వారాల పాటు ప్రతిష్టాత్మకంగా అమలుకు శ్రీకారం చుట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలో తొలి రోజు చేపట్టిన పనుల గురించి వివరాలను ఎంపీడీవో అంకిత్ ను అడిగి తెలుసుకున్నారు. వెంట స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ తులసీరామ్, పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మియా ఉన్నారు.

# చేతివృత్తుల కళల ప్రోత్సాహానికి మంచి అవకాశాలు

### జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్





**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల కళల ప్రోత్సాహానికి మంచి అవకాశాలు ఉన్నాయని, లబ్ధిదారులు కష్టపడి వ్యాపారాలను వృద్ధి చేసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రం లోని బోయవాడ ఎస్బిఆర్ ఫంక్షన్ హాల్ లో సూక్ష్మ, మధ్య, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సంస్థ ఆధ్వర్యంలో 3రోజులపాటు నిర్వహించనున్న ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారుల వాణిజ్య ప్రదర్శన ను కలెక్టర్ ప్రారంభించారు. లబ్ధిదారులు ఏర్పాటు చేసిన వివిధ చేతి వృత్తులను పరిశీలించి అనంతరం లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేతివృత్తుల కళాకృతుల ప్రోత్సాహంగా వ్యాపారాలను వృద్ధి చేసుకునేందుకు మంచి అవకాశం ఉందని అన్నారు. ఇందుకుగాను ప్రభుత్వం ద్వారా మొదటి విడుతన లక్ష రూపాయల రుణం మంజూరు చేయడం జరుగుతుందని, 18 నెలల్లో తీసుకున్న రుణం తిరిగి చెల్లిస్తే రెండవ విడత రెండు లక్షల రూపాయలను మంజూరు జరుగుతుందని చెప్పారు. ఎంఎస్ఎంఈ ద్వారా తక్కువ వడ్డీకి రుణం అందుబాటులో ఉండడం వల్ల చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకునే వారికి ఇది మంచిగా ఉపయోగ పడుతుందని అన్నారు. జిల్లాలో సుమారు 3580 మంది లబ్ధిదారులు ఎంఎస్ఎంఈ కింద దరఖాస్తులు చేసుకున్నారని, వారందరికీ శిక్షణ నిర్వహించడం జరుగుతున్నదని, శిక్షణ పూర్తయిన తర్వాత వ్యాపార మెలకువలను అందిపుచ్చుకొని రుణంతో పాటు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, దీని ద్వారా మరింత లబ్ధి పొందవచ్చువని అన్నారు. పిఎం విశ్వకర్మ 3 రోజుల వాణిజ్య ప్రదర్శన ద్వారా మార్కెట్ సదుపాయాలు, డిజిటల్ మార్కెట్ సౌకర్యం వంటి వాటిపై అవగాహన కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ ద్వారా పొందిన ఋణంతో కష్టపడితే మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఎంఎస్ఎంఈ ద్వారా అమలు చేసే పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఎంఎస్ఎంఈ ద్వారా రుణం పొంది వారు నిర్వహించుకుంటున్న వ్యాపారాలపై వివరించారు. ఎంఎస్ఎంఈ సహాయ సంచాలకులు నవీన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి పరిశ్రమల మేనేజర్ సతీష్, ఎల్డిఎం శ్రామిక్, మెప్మా పీడీ శ్రీనివాస్, బీసీ సంక్షేమ అధికారి సంజీవ, పోస్టల్ సూపరింటెండెంట్, పాల్గొన్నారు.

# యూరియా యాప్ వద్దు... పాత పద్ధతే ముద్దు...

### చింతపల్లిలో యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



**చింతపల్లి మార్చి 6 ప్రభాత వార్త :** యూరియా యాప్‌లో వద్దని..పాత పద్ధతీ దుకాణాల్లోనే అందజేయాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు చింతపల్లి మండల కేంద్రంలో రైతులు నాగార్జున సాగర్ హైదరాబాద్ హైవై రోడ్డుపై బైఠాయించి శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... రైతులు పనులు మానుకొని యూరియా కోసం బారులు తీరుతున్నామని, యూరియా యాప్ పై అవగాహన లేక యూరియా కొరతతో పంటలు సన్నగిల్లు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ ఫోన్ వినియోగం తెలియని రైతులు యాప్లో బుక్ చేసు కోవడం తెలియక నానా ఇబ్బందులు పడుతున్నారు. యాప్ లో ఓటీపీ సిస్టమ్ ద్వారా రైతులు యూరియా బుక్ చేసుకోలేక పోతున్నామన్నారు.. చింతపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా వచ్చిందని బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు. చాలా మంది రైతులకు యూరియా బుక్ కాలేదు. దీంతో రైతులు రహదారి పై సుమారు పది నిమిషాలు ధర్నా నిర్వహించి వాహనాలు నిలిపేశారు. వైన్ షాపుకి లేని ఆన్లైన్ విధానం యూరియాకి ఎందుకని ప్రశ్నించారు. ఆన్లైన్ విధానం వెంటనే ఎత్తివేసి పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. అదికారులు వెంటనే స్పందించి యూరియా కొరత ఆదిగమించాలని కోరారు. ఇట్టి విషయం పై మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారిని వివరణ కోరగా చింతపల్లి మండలం లో రబి సీజన్ కు 5000 ఎకరాలు సాగులో వుంది. ఇప్పటి వరకు ఈ రబి సీజన్ లో 1100 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి వచ్చింది. ఇంకా 2 రోజుల్లో 80 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని రైతులు ఆందోళన చెందనవసరం లేదన్నారు. యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చూసుకోవడానికి ఇబ్బంది పడే రైతులు రైతువేదిక లందు వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయం తీసుకోవాలన్నారు

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ

### ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు



**కట్టంగూర్, మార్చి 6, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల వ్యాప్తంగా శుక్రవారం నుంచి ప్రారంభించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు కోరారు. కట్టంగూర్ మండల పరిషత్ కార్యాలయములో తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99రోజుల ప్రగతి కార్యచరణాలో భాగంగా ఎంపిడిఓ పి.జ్ఞాన ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ పరిసరాలను శుభ్ర పరిచారు. ప్రజా పాలన ప్రగతి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులో పారిశుధ్యం మెరుగుదల, వీధి దీపాల నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న పౌర సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపిడిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి కె.స్వరూపరాణి, పర్యవేక్షకులు చింతమళ్ళ చలపతి, కట్టంగూర్ గ్రామ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, ఉపసర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, కట్టంగూర్ గ్రామపంచాయితి పాలకవర్గం, పంచాయితీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కట్టంగూర్ గ్రామపంచాయతీలో...కట్టంగూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వార్డుల్లో శుక్రవారం నుంచి ప్రారంభించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచి ముక్కాముల శ్యామల శేఖర్ కోరారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులచే ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, ఏకుల సుజాత సైదులు, యర్కల శశి కుమార్, కానుగు సైదమ్మ, బొమ్మగాని మహేష్, పులకరం శీను, శ్రీరాం సంధ్యా వీరేశం, ముషం లావణ్యఉమేష్, మైనం ఉమ అంబేద్కర్ తదితరులు ఉన్నారు.




# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**మాడుగులపల్లి, మార్చి 06 ప్రభాత వార్త**



కుటుంబ కలహాలు, భార్య భర్తల మధ్య చీటికి మాటికీ తగువులు పడుతున్న క్రమంలో, తాగుడుకు బానిస అయిన కుక్కడం గ్రామానికి చెందిన ఆవుల మల్లేష్ (41) తండ్రి జానయ్య గురువారం రాత్రి ఇంట్లో ఫ్యాన్ కు ఊరివేసుకుని మరణించినట్లు కుటుంబ సభ్యులు, భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి కీ తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అందచేసినట్లు ఎస్ ఐ క్రీష్ణయ్య తెలిపారు. మృతుడికి భార్య కుమారుడున్నారు.

# బాలుర మిస్సింగ్ కేసులో బబ్లు చారి మృతదేహం లభ్యం

**హాలియా, ప్రభాత వార్త, మార్చి 6:**



ఈనెల మూడో తేదీన జరిగిన మిస్సింగ్ కేసు విచారణలో భాగంగా నాగార్జునసాగర్ ఎడమ కాల్వలోని పెద్దదేవులపల్లి రిజర్వాయర్ ప్రాంతంలో గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం కన్నకుంట్ల బబ్లు చారి మృతదేహం లభించింది. సందర్భంగా పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి తల్లిదండ్రులకు మృతదేహాన్ని అప్పగించారు. కేసు విషయంలో తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# హరీష్ రావును కలిసిన కౌన్సిలర్ కేతావత్ రూప్లా నాయక్.

**దేవరకొండ, మార్చి 06, ప్రభాత వార్త :**



దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్లా నాయక్ హైదరాబాద్ లో మాజీ మంత్రి టి. హరీష్ రావును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రూప్లా నాయక్ ను హరీష్ రావు అభినందిస్తూ ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని సూచించారు. రానున్నది మన ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేసినట్లు రూప్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కావ్య శ్రీ పెళ్లికూతురు మహోత్సవానికి హాజరైగాజుల సుకన్య శ్రీనివాస్

### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు

నకిరేకల్ .ప్రభాతవార్త. మార్చి 6 నకిరేకల్ మున్సిపాలిటీ పరిధి 13 వ వార్డుకు చెందిన ఉపాధ్యాయులు చెల్లా అంజయ్య పద్మ గార్ల కూతురు కావ్య శ్రీ పెళ్లికూతురు మహోత్సవానికి హాజరై పెళ్లికూతురుని ఆశీర్వదించి నగాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ నాలుగవ వార్డు కౌన్సిలర్ . 13వ వార్డు కౌన్సిలర్ పోతుల సునీత రవీందర్ తదితరులు పాల్గొన్నారు



## కోదాడ వార్త



# సహజసిద్ధ పద్ధతులతో చీడ, పీడల నివారణ

**నడిగూడెం, మార్చి 6, ప్రభాతవార్త:**

సహజ సిద్ద పద్దతులతో చీడ, పీడల నివారించవచ్చని కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) తెలిపారు. శుక్రవారం ఆయన స్వచ్చందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర కార్యక్రమం లో భాగంగా రామాపురం లో పలువురి వరి పొలాలను సందర్శించి ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వాతావరణం మార్పులు చోటు చేసుకోవడం తో వరిలో పలు రకాల పురుగులు, తెగుళ్ల ఆశిస్తున్నాయన్నారు. వాటి నివారణకు రసాయన పురుగు మందులు వాడకుండా మనకు అందుబాటులో ఉన్న వేప ఆకులతో నీమాస్త్రం, తూటికాడ, ఆవు, మూత్రం పేడ ద్రావణం, కాషాయలు వాడి సమర్థవంతంగా నివారించవచన్నారు. అలాగే నేల సారం పెరగాలంటే జీవామృతం వాడాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా



ప్రతి ఒక్కరు కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సింగిరెడ్డి పుల్లారెడ్డి, కొమ్ము అంజి, నోసిన వీరబాబు, ఎర్ర నాగులు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సమాఖ్య సంఘ నూతన భవనానికి శ శంకుస్థాపన

**అనంతగిరి మార్చి 06 ప్రభాత వార్త**

:మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో మహిళల సాధికారతకు కేంద్రంగా మహిళ సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కంటూ లాజర్,ఉప సర్పంచ్ గింజుపల్లి జగన్ అధ్యక్షతన నిర్వహించారు.నూతన భవనం గ్రామ మహిళలకు సమావేశాలు,సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపయోగపడుతుందని వారు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో హరి సింగనాయక్



హాజరై మాట్లాడారు భవనం మహిళలకు శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు,నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్,వార్డు సభ్యులు సూరయ్య,రామయ్య, సైదమ్మ,కల్పన,శ్రావణి నాగేంద్రబాబు,మాధవి గోపి పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు పాదపూజ చేసిన విద్యార్థులు

**అనంతగిరి మార్చి 06 ప్రభాతవార్త:**

ఆధునిక సెల్ ఫోన్ యుగంలో నేటితరం పిల్లలకు తల్లిదండ్రులు,పెద్దల పట్ల గౌరవ మర్యాదలు తగ్గిపోతున్నాయి.ఇటువంటి పోకడలకు తావు లేకుండా పిల్లల్లో విలువలు నేర్పించేందుకు గొండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమం చేపట్టారు.శుక్రవారం మండల పరిధిలోని గొండ్రియల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలకు హాజరవుతున్న 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల చేత జీవితాన్ని ఇచ్చి ఉన్నత స్థానాలకు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు పాద పూజ చేయించి మాతృవందనం చేయించారు.విద్యార్థుల తల్లి దండ్రులను పిలిపించి పూజా కార్యక్రమం ఏర్పాటు చేశారు.తల్లిదండ్రులకు పిల్లలే స్వయంగా కాళ్లు కడిగి పూజలు చేసి పెద్దల పట్ల గౌరవాన్ని చాటుకొన్నారు.దీంతో పిల్లలు కూడా ఉత్సాహంగా తల్లిదండ్రులకు పాద పూజ చేశారు.ఇటువంటి కార్యక్రమాల వల్ల చిన్నారుల్లో తల్లిదండ్రుల విలువల పట్ల అవగాహన కలుగుతుందని



మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు తెలిపారు.ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల జీవితంలో మొదటి,అతి ముఖ్యమైన గురువులని,మార్గదర్శకులుగా పుట్టినప్పటి నుండి,వారు పిల్లలకు నైతిక విలువలు,ప్రవర్తన,ప్రేమ,జీవిత పాఠాలను నేర్పుతారన్నారు.వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతారని,నిస్వార్థ ప్రేమ,త్యాగం పిల్లల సమగ్ర వికాసానికి,ఉన్నత స్థానాలకు ఎదగడానికి బలమైన పునాదిని వేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీసి చైర్మన్ గొట్టుముక్కల లత బాబురావు,ఇంచార్జ ప్రధాన ోపాధ్యాయులు అశోక్ రెడ్డి,ఉపాధ్యాయులు యల్ల య్య,ఉపేందర్,విజయ్ కువ ార్,ం ఫీ,వేణు ,వెంకటరత్నం,( శీధర్,మీరావలి,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నంది పురస్కార అవార్డుగ్రహీత డాక్టర్ మొలుగూరి గోపయ్య ఘన సన్మానం

**అనంతగిరి మార్చి 06 ప్రభాత వార్త:**

సిరి పౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు వ్యవసాయ సామాజిక కార్యకర్త కిసాన్ సేవారత్న మరియు నంది పురస్కార అవార్డు గ్రహీత డాక్టర్ మొలుగూరి గోపయ్య సేవలు అభినందనీయమని సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో డాక్టర్ మొలుగూరి గోపయ్య నంది పురస్కార అవార్డు అందుకున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిరి పౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు వ్యవసాయ సామాజిక కార్యకర్త కిసాన్ సేవారత్న నంది పురస్కార అవార్డు గ్రహీత డాక్టర్ మొలుగూరి గోపయ్యను సర్పంచ్ శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు.అనంతరం సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ మొలుగూరి గోపయ్య రైతులకు అం దిస్తు న్నసేవలను కొనియాడారు.రాష్ట్ర స్థాయిలో నంది పురస్కార అవార్డు రావడం అభిన ందనీయమని అన్నారు.డాక్టర్



మొలుగూరి గోపయ్య మాట్లాడుతూ తానుగత నాలుగేండ్లుగా స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై చేపట్టిన రైతు చైతన్యయాత్రకు గుర్తింపుగా ఈ అరుదైన గౌరవం లభించిందన్నారు.కార్యక్రమంలో రైతులు కొల్లు సుబ్బారావు,దాములూరి మురళి,చిప్పల రాంబాబు,పగిడిఉపేందర్,పగిడి వెంకటేశ్వర్లు,కల్లేపల్లి నరసింహ,జంగిలి వెంకటేశ్వర్లు,మన్నెం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సర్వీస్ రోడ్డు వెడల్పుకు ప్రతిపాదనలు

**మునగాల , మార్చి 6, ప్రభాతవార్త**

:మండల కేంద్రంలో ఉన్న అండర్పాస్ వంతెనకు ఇరువైపులా సర్వీస్ రోడ్డును వెడల్పు చేసేందుకు ప్రతిపాదనలు చేస్తున్నామని ఎన్ హెచ్ ఏఐ ప్రాజెక్టు మేనేజర్ నాగకృష్ణ కు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నల్లపాటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వెడల్పు చేసేటటువంటి సర్వీస్ రోడ్డు ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం లో గణపవరం క్రాస్ రోడ్ వద్ద సింగిల్ వే సర్వీస్ రోడ్డు ఉండడంవల్ల గంటలు తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుందని ఎన్ హెచ్ హైవే అధికారుల దృష్టికి తీసుకుపోతున్నట్లు తెలిపారు. తక్షణమే నేషనల్ హైవే అథారిటీ అధికారులు తక్షణమే స్పందించి ఫుట్ ఫ్లాట్ ఫామ్ గా ఏర్పాటుచేసిన డివైడర్ను సుమారు ఆరడుగుల వరకు ప్లాట్ ఫామ్ డివైడర్ను తొలగించాలని సూచించారు. దీంతో అండర్పాస్ వంతెన వద్ద ట్రాఫిక్ జామ్ సమస్య తొలగిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి చంద్రశేఖర్,

# ఘనంగా రేపాల శ్రీ లక్ష్మీ నరసింహుని వసంతోత్సవం

**మునగాల ,మార్చి 6, ప్రభాతవార్త**

: మండల పరిధిలో ని రేపాల లక్ష్మీ ్మనరసింహుని ఆలయంలో వసంతోత్స వం ( గాందోళి) కార్యక్రమాన్ని శుక్రువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ శివారు గుట్టపై స్వయంభు వెలసిన శ్రీ లక్ష్మీ ్మనరసింహ స్వామిని భక్తిశ్రద్ధలతో కొలిసిన వారికి కొంగు బంగారం వలె వరాలు అందించే స్వామివారి జాతర బ్రహ్మోత్స వాల్లో వారం రోజులపాటు ఉత్స వాలు నిర్వహించారు. లక్షి ్మ నరసింహ స్వామి ఆదిలక్షి ్మ చెంచులక్షి ్మ అమ్మవార్లను పల్లకిలో ఏర్పాటుచేసి కన్నుల పండువగా వసంతోత్స వ గాందోలి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు చివలూరి రామకృష్ణ చార్యులు సాయి ఎంతో అంగరంగ వైభవంగా డోలు సన్నాయి మేళం, వేదమంత్రోత్స వాలతో నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సారిక చిన్నరామయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, సొంటి శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

# నడిగూడెంలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక



**నడిగూడెం, మార్చి 6, ప్రభాతవార్త**

:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నడిగూడెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని న్ని విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్సూర్ నాయక్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి నాణ్యత పరిశీలన

**నడిగూడెం, మార్చి 6, ప్రభాతవార్త**

:మండల కేంద్రమైన నడిగూడెంలో నీటి నాణ్యత పరిశీలన నిమిత్తం శుక్రవారం నమూనాలను సేకరించారు. ప్రయోగశాలకు పంపి పరీక్షలు నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నట్లు సంబంధిత అధికారి బాలకృష్ణ తెలిపారు. నీటి నాణ్యతను తెలుసుకోవాలంటే నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, గ్రామపంచాయతీ వర్కర్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల తనిఖీ

**నడిగూడెం, మార్చి 6, ప్రభాతవార్త**

: మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను ఇంటర్ బోర్డు స్క్వాడ్ సభ్యులు తనిఖీ చేశారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరుతెన్నులు పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. శుక్రవారం ఇంటర్ ద్వితీయ సంవత్స రం గణితం, జువాలజీ పరీక్షలతో పాటు వృత్తి విద్యా కోర్సు ల పరీక్షలను నిర్వహించారు. ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రెండు పరీక్షా కేంద్రాల సి ఎస్ లు, డి వో లు పాల్గొన్నారు.

# అమీనాబాద్ లో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు

**అనంతగిరి మార్చి 06 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో శుక్రవారం పశు వైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులలో ఉచిత గర్భకోశ సంబంధ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి సురేంద్ర మాట్లాడుతూ పశువులన్నింటికీ



టీకాలు తప్పనిసరిగా చేసుకోవాలని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ శిబిరంలో 27 పశువులకు పరీక్షలు నిర్వహించి గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స అందించామని తెలిపారు.ఈగలు,దోమలు,గోమార్లు ద్వారా పశువులకు వ్యాధులు వ్యాపిస్తాయని పశువులను శుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాదులు వ్యాప్తిని అరికట్టవచ్చని అన్నారు. ఉప సర్పంచ్ గోపతి కవిత బిక్షమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న టీకాలను విధిగా రైతులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు.అనంతరం పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించి పశువులకు మందులను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్ వైజర్ గోపాల్ మాదసు సైదులు,గోపాలమిత్ర గోపాల్ రావు,స రిత,నరేంద్రారెడ్డి,ప్రదీప్,రైతుకు తదితరులు పాల్గొన్నారు.

# నందికొండలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య చరణ

**నాగార్జునసాగర్ ప్రభాతవా మార్చి 6**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ప్రారంభమైంది.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా 632026 నుండి 12 3 2026 వరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించడం పారిశుద్ధ్యాన్ని పెంపొందించడం పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తో స్థానిక మున్సిపల్ కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయడం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ



అభివృద్ధి పనులను పర్యవేక్షి స్తారని తెలిపారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ , నలుగురు కౌన్సిలర్లు మాత్రమే హాజరవటం గమనార్హం.




# పట్టణాభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 6:**

హాలియా పట్టణ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా భాగస్వాములై మున్సిపాలిటీకి పూర్తి సహకారం అందించాలని మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 1వ వార్డు పరిధిలో సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆర్పీలు మున్సిపల్, అధికారులు సిబ్బందితో కలిసి పట్టణాభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం సూచించిన పలు ముఖ్యంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులలో నిరంతర పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల అవగాహన కల్పించడం, తడి చెత్త పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియను వేగవంతం



చేయడం, డ్రైనేజీలలో పూడికతీత, కాల్వల శుభ్రత, పట్టణ శుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఈనెల 12వ తేదీ వరకు కొనసాగుతుందని ఈ నిర్ణీత కాలంలో హాలియా పట్టణాన్ని ఆదర్శవంతమైన, పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు కుందూరు వెంకటరెడ్డి, చెరుపల్లి ముత్యాలు, దీపావత్ ప్రసాద్, బొంగరాల యేసు రాజు, కౌన్సిలర్ల ముఖ్య సలహాదారులు చిట్టిపోలు కరుణాసాగర్, నగరికంటి సైదులు, కడమంచి శీను, మజారుద్దీన్, మున్సిపాలిటీ అధికారులు, ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు

## ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం

**పెద్దవూర మార్చి 6 ప్రభాతవార్త**



ఆడపిల్లలను రక్షి ంచి ఆడపిల్లలను చదివిద్దామని ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్టు చలకుర్తి సెక్టార్ సూపర్వైజర్ గౌసియా బేగం అన్నారు. శుక్రవారం చలకుర్తి జడ్పీహెచ్ఎస్ లో బేటి బచావో బేటి పడావో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ, బాల్య వివాహాలు, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య శుభ్రత, నెలసరి శుభ్రత వంటి విషయాలపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకుంటే వచ్చే నష్టాల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మధ్యలో చదువు ఆపివేయకుండా చదువుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ లక్షి ్మ, ఉపాధ్యాయులు,సైదా నాయక్, శోభారాణి, పద్మ, శ్రీదేవి ప్రమీల, వెంకటయ్య, నాగరాజు, శంకర్, అంగన్వాడీ టీచర్స్ శాంతా,యాద మ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి

**పెద్దవూర మార్చి 6 ప్రభాతవార్త**



మండల పరిధిలోని పులిచర్ల వాస్తవ్యులు అయినటువంటి గుజ్జ సుమతి గుజ్జ చెన్నారెడ్డిల ఆహ్వానం మేరకు విజయ లక్షి ్మ ఫంక్షన్ హాల్ కొండ మల్లేపల్లి నందు ముఖ్య అతిథిగా హాజరై వధూవరులు కావ్య రెడ్డి అర్జున్ రెడ్డి లను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బి.ఆర్.యస్ నాయకులు మేరెడ్డి జైపాల్ రెడ్డి,, పోతునూరు సర్పంచ్ సంతోష్, అలుగుబెల్లి ఆదిరెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి(ముని), పొదిళ్ళ శ్రీనివాస్, గుజ్జ అమృతమ్మ దేవా రెడ్డి, యర్రబోతు లక్ష ్మమ్మనర్సిరెడ్డి, గుజ్జ వెంకటరెడ్డి, దేవసాని శ్రీనివాస రెడ్డి, వడ్లపల్లి శ్రీనివాస రెడ్డి, వడ్లపల్లి నర్సిరెడ్డి, నారెడ్డి సైదిరెడ్డి, నారెడ్డి జాన్ రెడ్డి, పులిచర్ల, ఎన్మిదిగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా బత్తాయి రైతులకు అరుదైన గౌరవం

**గుర్రంపోడు, మార్చి 6, ప్రభాతవార్త:**



నల్లగొండ జిల్లా బత్తాయి రైతులకు అరుదైన గౌరవం లభించింది. ఆర్గానిక్, నేచర్ ప్యామిలీ సాగులో నల్లగొండ జిల్లా బత్తాయి పంటకు అరుదైన గౌరవం దక్కింది. సేంద్రియ, జీవన ఎరువులు వాడటం, నూతన సాగు పద్ధతులతో అధిక దిగుబడులు సాధించిన జిల్లాలో ఇద్దరు బత్తాయి రైతులను నేషనల్ రీజనల్ ఆర్గానిక్ కేంద్రం నాగపూర్ వారి గుర్తించారు. 202526 సంవత్సరానికి గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ నెల 7వ తేదీన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్ మెంట్ కేంద్రంగా అవార్డుల ప్రదానోత్సవం అందించబోతున్నట్లు జిల్లా ఉద్యానవనశాఖాధికారి కె. సుభాషిణి తెలిపారు. జిల్లాలో గుర్రంపోడు మండలం బ్రాహ్మణగూడెం గ్రామ రైతు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, తిరుమలగిరి మండలం మల్గి రెడ్డిగూడెం గ్రామానికి చెందిన మల్గిరెడ్డి భాస్కర్ రెడ్డిలు అవార్డులకు ఎంపికైనట్లు జిల్లా ఉద్యానవన శాఖాధికారి కె. సుభాషిణి తెలిపారు. గత దశాబ్దకాలంగా బత్తాయి రైతులకు తగిన గౌరవం ప్రభుత్వం నుంచి లభించలేదని, తాజా ఇద్దరు బత్తాయి రైతులను ఎంపికచేయడం నేటికి బత్తాయి రైతులకు గౌరవం దక్కినట్లుయిందని జిల్లా బత్తాయి రైతు పరస్పర సహకార సంఘం అధ్యక్షుడు సురుగురు శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బత్తాయి రైతులను గుర్తించిన రాష్ట్ర ఉద్యానవనశాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, జాయింట్ డైరెక్టర్ బాబు నాయక్, జిల్లా ఉద్యానవనశాఖాధికారి సుభాషిణిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రత

**నిడమనూరు ప్రభాతవార్త మార్చి 6**



నిడమనూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో సందర్భంగా నిడమనూరు తాసిల్దార్ కార్యాలయాన్ని తాహిల్దార్ కృష్ణయ్య పరిశుభ్రతను భాగంగా చీపురుతో తమ కార్యాలయాన్ని దుమ్ము ధూళి ఉండకుండా శుభ్రంగా ఉండే విధంగా గ్రామ పాలన అధికారులతో చీపురుతో ఊడ్చి తమ కార్యాలయంలో పరిశుభ్రతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ పాలన అధికారులు నజీర్, సైదులు, ప్రసాద్ జూనియర్ అసిస్టెంట్ సైదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 6**

: అనుముల ఐటిఐ కళాశాలలో ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు అప్రెంటిషిప్ జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ భీమనబోయిన ఆండాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐల నందు ఉత్తీర్ణితులైన అన్ని ట్రేడ్ల అభ్యర్థులకు అనుములు ఐటెం కళాశాల నందు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు వెబ్ సైట్ నమోదు చేసుకొని నకలు కాపీని, బయోడేటా ఫామ్ తో పాటు సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జత చేసి మేళకు హాజరుకావాలని పేర్కొన్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మిగతా వివరాలకు 9505275170, 8341387860 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురి మృతికి కారణమైన నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష

**నిడమనూరు ప్రభాతవార్త మార్చి 7**

నిడమనూరు గ్రామంలో తేదీ2042021న షేక్ రంజాన్ శ్రీ/ని జానీ మియాశ్రీ/ని మిర్యాలగూడ అనే లారీ డ్రైవర్ లారీని అతివేగంగా, జాగ్రత్తగా, నిరక్ష ్యంగా నడుపుతూ టాటా ఏసీ బైక్ ని ఢీకొట్టడంతో పెద్దవూర మండలం తెప్పలమడుగు గ్రామానికి చెందినతరి తరి శ్రీనివాస్, తరి విజయ తరి శ్రీవిద్య, తరి వర్షిత్ చనిపోగా మరికొందరు గాయపడగా.. షేక్ రంజాన్ పైన నిడమనూరు పోలీస్ స్టేషన్లోద్సి.వివి. 82/2021గ్/బ304 11.338,337ఐపీసీ కేసు నమోదు కాగా శుక్రవారం అట్ట కేసులో జ్యు అడిషనల్ డిస్టిక్ మరియు సెషన్ జడ్జ్ కోర్టు మిర్యాలగూడ జడ్జ్ శ్రీ కె.వి. చంద్రశేఖర్ రావు లారీ డ్రైవర్ షేక్ రంజాన్ కు ఐదు సంవత్సరాలు సాధారణ జైలు శిక్ష విధించినారు. ఇట్టి కేసులో రాసి క్యూట్ తరఫున సాక్షులను ప్రవేశపెట్టిన కోర్టు కానిస్టేబుల్ రవీందర్ రాథోడ్ ని నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్,హాలియా సీఐ.డి.సతీష్ రెడ్డి ని అభినందించారు.

# జాతరకు ముస్తాబవుతున్న గట్టు మైసమ్మ ఆలయం...

## ....కన్నుల పండుగగా మూడురోజులు ఉత్సవాలు...

## ....వేలాదిగా తరలి రానున్న భక్తులు





**చింతపల్లి,మార్చి6,ప్రభాతవార్త:** భక్తులు కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా శ్రీ గట్టు లక్ష్మీ ౖ మైసమ్మ 31వ జాతర ఉత్సవాలకు ముస్తాభవుతుంది. ఈ నెల 12నుండి 14వరకు మూడురోజులపాటు జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలను మనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. హైద్రాబాద్-నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై చింతపల్లి, నసర్లపల్లి గ్రామాలమధ్య రోడ్డు పక్కనే శ్రీ గట్టు లక్ష్మి ౖ మైసమ్మ మాత ఆలయాన్ని సుమారు 42ఏళ్ల క్రితం నిర్మించారు. అంతకు ముందు ఇక్కడ చిన్న గుడి మాత్రమే ఉండేది. భక్తులు ఇచ్చిన విరాళాలతో అమ్మవారి విగ్రహాన్ని 24ఏళ్ల క్రితం ప్రతిష్టించి ఆలయాన్ని నిర్మించారు. దేవాలయం రాష్ట్ర రహదారిపక్కనే ఉండటంతో మండల ప్రజలే కాకుండా ఇత మండలాల ప్రజలు ఎంతో నమ్మకంతో అమ్మవారిని కొలుస్తారు. ఆలయ ప్రాంగణంలో నాగులపుట్ట ఉన్నది. దీంతో అమ్మవారి దర్శనం అనంతరం పుట్టలో పాలు పోసి, గుడ్లు, పండ్లు పెట్టి నాగులకు పూజలు నిర్వహిస్తారు .భక్తులు ప్రతి ఆది, శుక్రవారాల్లో ముడుపులు కట్టి కోర్కెలు కోరుకుంటారు. కోరిన కోర్కెలు తీరగానే అమ్మవారికి పూజలు జరిపి కందూర్లు చేస్తారు. రహదారిపై వచ్చిపోయే భక్తులతో ఆలయం ఎల్లప్పుడూ సందడిగా ఉంటుంది. నూతన వాహనాలు కొనుగోలు చేసినవారు ఇక్కడ పూజలు చేయిస్తుంటారు. మూడు రోజులపాటు ఉత్సవాలు:తనను నమ్మిన భక్తులను చల్లగా చూసే తల్లి, కరుణించి కాపాడు ముగ్గురమ్మల మూల పుటమ్మ శ్రీ గట్టు లక్ష్మి ౖ మైసమ్మ జాతర ఉత్సవాలు ఈ నెల 12 నుండి మూడు రోజుల పాటు వైభవం గా జరుగనున్నాయి. 12న గురువారం జాతర ప్రారంభం, నఅమ్మవారి పూజ, 13న శుక్రవారం బోనాలు, ఫలహారపు బండ్లు, వనవాసం, అన్నదానం, 14న ముగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. వేసవికాలం భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలగ కుండా వారి సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తునట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఆలయ నిర్మాణం, ఉత్సవాలను భక్తుల విరాళాలతో ఏటా ఘనంగా నిర్వహించుకోవడం విశేషం. ఉత్సవాల సందర్భంగా భజనలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పీఠాధిపతులు దున్న ఇద్దయ్య, కురుమిద్దె జంగయ్య, పర్వతనంద స్వాములు, బాలయ్య, రాములు ప్రతిష్టించిన ఈ శ్రీ గట్టు లక్ష్మీ ౖ మైసమ్మ పూజలను పూజారి గండికోట చంద్రశేఖర్ ప్రతినిత్యం నిర్వహిస్తుంటారు.

### అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

**: ఆలయ పూజారి గండికోట చంద్రశేఖర్.**



ఈ నెల 12నుండి 14వరకు మూడురోజులపాటు నిర్వహించనున్న శ్రీ గట్టు లక్ష్మీ ౖ మైసమ్మ మాత జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. హైవే పక్కకు దేవాలయం ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలతోపాటు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు అమ్మవారిని దర్శించు కుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి జాతర ఉత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులై కార్యక్రమాలను విజయవంతం చేయగలరని కోరారు.




## యువజన కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం

**చండూరు, మార్చి6, ప్రభాతవార్త:**



మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన చండూరు మున్సిపల్ ఛైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ ఛైర్మన్ భూతరాజు దశరథ, వార్డుకౌన్సిలర్లను యువజన కాంగ్రెస్ కమిటీ శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ, చండూరు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోము లింగస్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు ఖలీల్, నాగరాజు, సైదులు, సమీర్, గురుజ రమేష్, ఇరిగి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి..

**కొండమల్లేపల్లి, మార్చి, ప్రభాతవార్త:**



వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్డులో విష్ణు కాంప్లెక్స్‌లో ఊరే సురేష్ ఏర్పాటు చేసిన శ్రీ సూర్య జ్యూస్‌బార్, స్నాక్స్ సెంటర్‌ను ఆయన రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన జ్యూస్‌లను సరసమైన ధరలలో విక్రయించాలని అన్నారు. నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు బిజిలి లింగం, గంట మల్లేష్, బూడిద మల్లేష్, బత్తుల విజయ్, బక్కులయ్య, అందుగుల వెంకటేష్, అందుగుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం

### ... ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు





**చండూరు,మార్చి6,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం ప్రగతి ప్రణాళిక" 99రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమమును చండూరు మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు శుక్రవారం ప్రారంభించారు. ఆయన అధ్యక్షతన మున్సిపాలిటీ కార్యాలయం పక్కనగల గెస్ట్‌హౌస్‌లో ఈ కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలచే ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రజా నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు.. కార్యక్రమములో భాగంగా 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో మార్చి6. నుండి మే15వరకు మున్సిపాలిటీలో గల ప్రతి వార్డులో నిర్వహించే స్పెషల్ సానిటేషన్ డ్రైవ్, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ సంబంధించిన కార్యక్రమాలను మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం వివరించారు. మున్సిపల్ ఛైర్మన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపాలిటీ అన్ని వార్డులలో దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా అన్ని వార్డులలో బ్లీచింగ్ చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమములో వైస్ ఛైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదవ్‌రెడ్డి, జెల్ల ధనమ్మశీను, కోన్రెడ్డి మధు, కోడి సుష్మవెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఐతరాజు మల్లేష్, జున్ను, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్లు ఊడ్చిన మున్సిపల్ ఛైర్ పర్సన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు, మార్చి6, ప్రభాతవార్త:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చండూరు మున్సిపల్ ఛైర్ పర్సన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రధాన రహదారిలో గల రోడ్లను తనే పొరకపట్టి ఉడ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తాము నివసించే ప్రదేశాలలో పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, రోడ్ల వెంబడి నీరు నిలువ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం, వైస్ ఛైర్మన్ బూతరాజు దశరథ, పాలక మండలి, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా తుమ్మలపల్లి జాతర.

### అగ్ని గుండాలలో పాల్గొన్న భక్తులు...

**చండూరు,మార్చి6,ప్రభాతవార్త:** తుమ్మలపల్లి శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మండలంలో ప్రసిద్ధ శైవ క్షేత్రంకావటంతో వివిధ ప్రాంతాలనుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి దర్శనానికి తరలివస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున అగ్నిగుండాలు కార్యక్రమం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు అగ్నిగుండాలల్లో నడిచి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం భక్తుల శివానామస్మరణాలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి, గ్రామ సర్పంచ్ బోయపల్లి రాజేష్‌గౌడ్, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఛైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ఆలయ ధర్మకర్తలు బోయపల్లి రాములు, కురుపాటి వెంకటమ్మ ముత్తయ్య, జిల్లా నరసింహ, కారువంగ నరసింహ, కారువంగ తిరుపతయ్య, చండూరు సిఐ ఆదిరెడ్డి, ఎస్ఐ శివకుమార్, ఆలయ పూజారులు శంకర్ శర్మ, గిరి ప్రసాద్‌శర్మ, హరిప్రసాద్, ప్రజలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మూగ జీవాలకు సకాలంలో వైద్యం అందించాలి

**కట్టంగూర్ మార్చి 6, ప్రభాతవార్త,**

మూగ జీవాలకు పశు వైద్య సిబ్బంది సకాలంలో వైద్య సేవలు అందించాలని కట్టంగూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పశు వైద్యశాలను ఆమె ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు పశు వైద్యశాలలో పశువులకు అందిస్తున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. పశువులకు అవసరమైన చికిత్సలు సకాలంలో అందుతున్నాయా అని రైతులను, సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూగజీవాలకు సమయానికి వైద్యం అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పశువులకు అనారోగ్యం కలిగిన వెంటనే సరైన చికిత్స అందేలా పశువైద్యశాల సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పశువులకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం చేయకుండా



రైతులకు సహకరించాలని తెలిపారు. పశువులకు వ్యాధులు రాకుండా నివారణ చర్యలు కూడా చేపట్టాలని, టీకాలు, నట్టల నివారణ మందులు సకాలంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, ఏకుల సుజాత సైదులు, యర్కల శశి కుమార్, కానుగు సైదమ్మ, బొమ్మగాని మహేష్, పులకరం శీను, శ్రీరాం సంధ్యా వీరేశం, ముషం లావణ్యఉమేష్, మైనం ఉమ అంబేద్కర్ తదితరులు ఉన్నారు.




# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 6** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల సన్నాహక సమవేశం కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఏమి అవసరం ఉందో తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మున్సిపాలిటీ కమిషనర్, రంజిత్ కుమార్. నకిరేకల్ టౌన్ సిఐ హరిబాబు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఉమారాణి కృష్ణమూర్తి. పన్నాల రాఘవరెడ్డి .లింగాల వెంకన్న .మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏసు పాదం . స్థానిక కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్. లక్ష్మీనారాయణ గౌడ్. వీరు. శ్రీను. భిక్షం రెడ్డి. పోతుల రవీందర్ గౌడ్ .బానోతు వెంకన్న .రాచకొండ సునీల్ గౌడ్ .విజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ స్థితిగతులను అధ్యయనం చేయాలి

**డా.బెల్లి.యాదయ్య ప్రధానాచార్యులు**



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 6** విద్యతోపాటు సామాజిక అవగాహన పెంపొందేందుకు జాతీయ సేవాపథకం రూపొందించబడిందని, వాలంటీర్లు ప్రతిఒక్కరూ శ్రమదానం,అవగాహనా కల్పనల్లో అంకితభావంతో పాల్గొంటూ గ్రామ స్థితిగతులను అధ్యయనం చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు.ఈ రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ నిర్వహించే వారంరోజుల జాతీయ సేవాపథక ప్రత్యేక శిబిరాన్ని కేతేపల్లి మండలం ఇనుపాము గ్రామంలో ప్రారంభిస్తూ సభకు అధ్యక్షత వహించి ప్రధానాచార్యులు మాట్లాడారు.ఇనుపాముల స్వావలంబన కలిగిన గ్రామం అని,ఇక్కడ రైతులు ఆధునిక వ్యవసాయానికి, మహిళలు సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నిర్వహణలో సిద్ధహస్తులని, విద్య,ఉపాధి రంగాల్లోనూ ముందంజలో ఉన్నందున వాలంటీర్లు ఖిఅభివృద్ధి సుస్థిరతఖి ప్రాతిపదికన ఇనుపాముల గ్రామం నుండి అనేక అంశాలను నేర్చుకోవచ్చునని డా.బెల్లి యాదయ్య సూచించారు. కార్యక్రమానికి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి కె.హరిత అనుసంధానకర్తగా వ్యవహరించగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్,డా. శంకర్,నర్సింహాచారి,శివశంకర్,రవీందర్,ఉపేందర్ ,సుభాషిణి, కార్యాలయ సిబ్బంది వెంకన్న, కార్తీక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**: చైర్మన్ పందిరి గీతారమేష్.**

**చిట్యాల, మార్చి 06, ప్రభాతవార్త** ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జర్నలిస్టులు ప్రజల్లోకి తీసుకెళ్లి, అవి ప్రజలకు సక్రమంగా చేరేలా అవగాహన కల్పించాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతారమేష్ పేర్కొన్నారు. చిట్యాల మున్సిపల్ నూతన చైర్మన్గా ఎన్నికైన పందిరి గీతారమేష్, వైస్ చైర్మన్గా ఎన్నికైన గుండెబోయిన శ్రీలక్ష్మీ సైదులు దంపతులను శుక్రవారం మండల టీయూడబ్ల్యూజే (హెచ్-143) అధ్యక్షుడు రేగొండ వేణుమాధవ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ చిట్యాల అభివృద్ధికి సహకరించాలని వారిని కోరారు. అనంతరం జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్



భవనం ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్కు వినతిపత్రాన్ని వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్నేజు నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు కొల్లోజు శ్రీకాంత్, టీయూడబ్ల్యూజే (హెచ్-143) మండల కోశాధికారి బొడిగె విజయ్కుమార్, మండల కార్యదర్శి మూడ వెంకటాద్రి, అంతటి నాగరాజు, దేశగాని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 6**



మాదిగ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో అమలు చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పాల్గొన్న., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, శాసనసభ్యులు మాజీ మంత్రి కడియం శ్రీహరి,తోట లక్ష్మీనారాయణ, కాలే యాదయ్య, కాంతారావు, ప్రొఫెసర్ కాసిం, ప్రొఫెసర్ గడ్డం మల్లేశం , తాహసిల్దార్ రాధ పాల్గొన్నారు.

# దశలవారీగా చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధి

**చిట్యాల, మార్చి 06, ప్రభాతవార్త** చిట్యాల మున్సిపాలిటీ లో నెలకొన్న సమస్య లను దశలవారీగా పరిష్కరించి అభివృద్ధి చేస్తామని చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ పేర్కొన్నారు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీలోని 12వ వార్డులో నిర్వహించిన కార్యక్రమ లో శుక్రవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలు ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. అనంతరం స్థానిక ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధిలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను స్వచ్ఛత పాటించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, మున్సిపల్ కమిషనర్ దండు శీను, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది , వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఉచిత కంటి ఆపరేషన్ కొరకు వృద్ధుల తరలింపు

**కట్టంగూర్, మార్చి 6, ప్రభాతవార్త,**



మండలంలోని కురుమర్తి గ్రామానికి చెందిన 19 మంది వృద్ధులను శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సభ్యులు ఆకవరం బ్రహ్మచారి, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఐ హాస్పిటల్ ఆప్తమాలిక్ అసిస్టెంట్ బంగారు స్వాతిల ఆధ్వర్యం లో సూర్యాపేటకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఐ హాస్పిటల్ ఆప్తమాలిక్ అసిస్టెంట్ బంగారు స్వాతి మాట్లాడుతూ వృద్ధులకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేసి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి ఉచిత క్యాంపులను అర్హులైన వాళ్లంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# హేమలత మృతదేహానికి నివాళులర్పించిన సర్పంచ్, నాయకులు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 06** నార్కెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన జల హేమలత అనారోగ్యంతో గురువారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్,ఏడవ వార్డు సభ్యులు జిల్లా మహేష్ తదితర నాయకులతో కలిసి శుక్రవారం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో బషీర్,మందగిరి,వెంకట్రావు, ప్రణయ్ తదితరులు ఉన్నారు.

# ముఖ గుర్తింపు హాజరు నమోదు యాప్‌లో సమస్యలు

### సగం మందికి పైగా ఉపాధి హామీ పనులకు దూరం

### యాప్ లో నెలకొన్న సాంకేతిక సమస్యలు పరిష్కరించాలి





**నల్గొండ రూరల్ ఫిబ్రవరి ౦6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం వీబీ జీరాం జీ పథకంలో అక్రమాలను అరికట్టేందుకు ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు హాజరు విధానానికి ఆదిలోనే అడ్డంకులు ఏర్పడ్డాయి. యాప్ లో నెలకొన్న సాంకేతిక సమస్యలతో కూలీల ముఖ గుర్తింపు హాజరు నమోదుకు సాధ్యం కావడం లేదని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూలీల మస్టర్ విధానం అమల్లో ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఈనెల 2 నుంచి ముఖ గుర్తింపు హాజరు నమోదు ప్రవేశపెట్టింది. ఫీల్డ్ అసిస్టెంట్లు ఉదయం మధ్యాహ్నం కూలీల హాజరు నమోదు చేయాల్సి ఉండగా, కొత్త విధానంపై ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లకు ఎలాంటి శిక్షణ ఇవ్వకపోవడంతో క్షేత్రస్థాయిలో సమస్యలు ఏర్పడు తున్నాయి. హాజరు పక్కగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ ఆధార హాజరు నమోదు విధానంలో సాంకేతిక సమస్యలు ఏర్పడడంతో శుక్రవారం నల్గొండ మండలంలోని పలు గ్రామాల్లో పనులకు వచ్చిన కూలీల హాజర నమోదు చేసేందుకు ఫీట్ అసిస్టెంట్లు ప్రయత్నించగా యాప్ లో కూలీల వివరాలు లభించడం లేదని, కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు కొంతమంది కూలీల ఫోటోలు తీసుకోగా, మరి కొంతమంది కూలీల ఫోటోలు యాప్ లో కనిపించకపోవడంతో ఫోటో తీయడం లేదని అన్నారు.మరి కొన్నిచోట్ల ఉదయం నుంచి వచ్చిన కూలీలు గంటకు పైగా ఎదురుచూసినప్పటికీ యాప్ పని చేయకపోవడంతో కూలీలు ఇంటికి వెనుతిరిగి వెళ్లి పోయారు. గతంలో కూలీల ఆధార్ కార్డు నంబర్లను ఉపాధి హామీకి ఈ కేవైసీ లింకు చేసినప్పటికీ వివరాలు లభించకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కొక్క కూలికి ముఖ నమోదు చేసేందుకు సుమారు ఐదు నిమిషాలకు పడుతుండడంతో హాజరు సమయానికి సరిపోతుందని అన్నారు. ఒకరోజులో సుమారు 50 నుంచి 60 మంది ఉపాధి హామీ కూలీల ముఖ గుర్తింపు హాజరు నమోదుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. ప్రధానంగా మండలంలోని అనంతారం, ఖాజీ రామారం గ్రామాల్లో పాటు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉపాధి హామీ పనిచేసి తీరా ముఖ గుర్తింపు గుర్తించకపోవడంతో ఉపాధి హామీ కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన చెందుతున్నారు. కొత్తగా అమలు చేస్తున్న యాప్ లోని కొన్ని సాంకేతిక సమస్యలతో కూలీల హాజరు పూర్తిస్థాయిలో కావడంలేదని అధికారులకు వివరించిన అది కేవలం ఒక 5 కావడంలేదని చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు.సంబంధిత అధికారులు ఏపీవోలు, డిఆర్పీలు క్షేత్రస్థాయిలో సందర్శించి సాంకేతిక సమస్యలను పరిష్కరించి ఉపాధి హామీ కూలీలు సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో

### ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు

### తెలిపి న జిల్లా కలెక్టర్. బి. చంద్రశేఖర్



**నల్గొండ .ప్రతినిధి. ప్రభాత వార్త .మార్చి 6** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా నేడు (7.3.2026 శనివారం) మధ్యాహ్నం 12 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. సన్నాహక సమావేశం ఏర్పాట్ల పై శుక్రవారం ఆయన రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇన్చార్జీ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,ఇతర అధికారులతో కలిసి సమావేశం నిర్వహించే ఉదయాదిత్య భవన్లో ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం నిర్వహించే ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి ,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తోపాటు, ఉమ్మడి జిల్లాకు సంబంధించిన పార్లమెంటు సభ్యులు ,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులు హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 5దశల్లో, వివిధ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 న గ్రామ/ వార్డు స్థాయిలో ,ఏప్రిల్ 16న మండల /మున్సిపల్ స్థాయిలో, మే 2 న అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో, మే 22 న జిల్లా స్థాయిలో, జూన్ 2 న రాష్ట్రస్థాయిలో కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుంది ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 10 ప్రధాన అంశాల వారిగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మార్చి 6 నుండి 15 వరకు పరిసరాల పరిశుభ్రత , అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్లను పరిష్కరించడం జరుగుతుందని ,ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ , అవగాహన, ఏప్రిల్ 13 నుండి 18 వరకు "సురక్షితంగా చేరుకోండి" పేరున రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమం కింద వివిధ పథకాల కింద లబ్ధిదారుల ముఖాముఖి, లబ్ధి పొందిన లబ్ధిదారుల సమాచారం,పథకాలన్నీ లబ్ధిదారులకు అందేలా చూడడం ఉంటాయన్నారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత ,సంరక్షణ మరియు నోటు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం జరుగుతుందని ,మే 4 నుండి 10 వరకు వ్యవసాయం కింద రైతుల కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. మే 11 నుండి 16 వరకు విద్య కార్యక్రమాలపై అవగాహన, మే 18 నుండి 23 వరకు యువత, క్రీడల అంశాలపై కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు .మే 25 నుండి 30 వరకు మహిళల సంక్షేమంపై కార్యక్రమాల నిర్వహణ, అవగాహన కల్పిస్తారని తెలిపారు. జూన్ 1 నుండి 12 వరకు పర్యావరణ కార్యక్రమాల కార్య క్రమాలు ఉంటాయని ఆయన వెల్లడించారు. ఈ సన్నాహక సమావేశానికి అన్ని జిల్లాల అధికారులందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# టీఎన్జీవోస్ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**నల్గొండ టౌన్ ఫిబ్రవరి ౦6, ప్రభాతవార్త:** తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మహిళా విభాగం, నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8, 2026 సందర్భంగా మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టీఎన్జీవోస్ భవన్ నల్లగొండ నందు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వివిధ శాఖల మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు మురళి కార్యదర్శి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. శనివారం ఉదయం 11 గంటలకు టీఎన్జీవోస్ భవన్ నల్లగొండ నందు అత్యంత ప్రతిష్టాత్మకంగా మహిళా ఉద్యోగుల సభ నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా అధికారులు పాల్గొంటారు అని తెలియచేసారు. అన్ని శాఖల మహిళా ఉద్యోగులు శనివారం ఉదయం 11 గంటలకు కు నిర్వహించే మహిళా ఉద్యోగుల సభను అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసి నదిగా కోరారు.ఈ కార్యక్రమంలో నరసింహాచారి, విజయ్ కుమార్, డి.ఐ.రాజు, మనోజ్ ప్రదీప్, రనదేవ్, అజీమొద్దీన్, సత్య నారాయణ, భాస్కర్, సైదులు, రవినాయక్, రమ్యసుధ, విజయ కుమారి, లక్ష్మి, గీతాంజలి, సుజాత, సునీత, అనురాధ, కమల, నళిని, శైలజ, పద్మావతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధికి అంకితమవుతానని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ప్రతిజ్ఞ.

### మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి.

### పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం....

### మున్సిపాలిటీ చైర్మన్ పున్న శైలజ.



**దేవరకొండ,మార్చి ౦6, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రాణాలికలో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ సూచించారు. శుక్రవారం రోజు స్థానిక మీనాక్షి సెంటర్ వద్ద మానవహారం నిర్వహించి కౌన్సిలర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికను మున్సిపల్ పరిధి లో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు.ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహనా కల్పించి క్లిన్ అండ్ క్లియర్ గా పట్టణాన్ని మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కౌన్సిలర్ బిజిలి అంకులమ్మ, నాయకులు పున్న వెంకటేశ్వర్లు, గుండాల అంజయ్య, నజీర్ అహ్మద్, జానీ, సేవ్య నాయక్, పట్టణ మహిళ అధ్యక్షురాలు జాగృతి, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, మేనేజర్ అర్చన, రెవెన్యూ ఆఫీసర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయత....మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్....

**చింతపల్లి మార్చి 6 ప్రభాత వార్త :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు...ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని చింతపల్లి సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీ కమిటీ హాల్లో ఆమె ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...... ముస్లిం భక్తిశ్రద్ధలతో సోదరులు రంజాన్ మాసం అంతా ఉపవాస దీక్షలు నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, ఉపసర్పంచ్ రెహానా సిద్దిక్ బాబా,ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు వందనపు ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సదానందం,గ్రామ శాఖ గోవిందు రవి, కుమార్, వార్డు మెంబర్లు ముక్తల వెంకటేష్,అబ్బాస్,నరేష్,మాజీ కో ఆఫక్షన్ సభ్యులు జంగిర్, రియాజ్ పాషా, సదర్ సాబ్ సలీం,నజీరుద్దీన్, షఫీ, రెహముద్దీన్, షాబు, ముస్సు, రషీద్,మొహిద్దీన్, జూనైతుల్ ఖాష్మి,అబ్బాస్,జాఫర్,ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



# ప్రజల భాగస్వామ్యంతో పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

**మోత్కూరు, మార్చి 06 ప్రభాతవార్త;**

ప్రజల భాగస్వామ్యంతో పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న అన్నారు. శుక్రవారం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గడ్డం స్వప్న మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి వార్డులో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి 99 రోజుల ప్రణాళికను ఒక యజ్ఞంలా నిర్వహిస్తామని తెలిపారు. వార్డుల్లో చెత్తాచెదారం, డ్రైనేజీ సమస్యలు ఉంటే ప్రజలు వెంటనే సంబంధిత వార్డు కౌన్సిలర్ల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి, నిర్దేశిత సమయంలో పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పల్లెర్ల వెంకన్న, మున్సిపల్ కమిషనర్ కే. సతీష్ కుమార్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి



కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమం ప్రారంభంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది, పట్టణ ప్రజలు అభివృద్ధి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వార్డు వీధుల్లో పారిశుద్ధంపై అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ కురుమిళ్ల ప్రమీల, 3వ వార్డు సుల్తాన్ స్వామి, 4వ వార్డు కొండ శోభా సోమల్లు, 5వ వార్డు మొగుళ్ల అనురాధ, 7వ వార్డు ఘనగాని శైలజ నరసింహ, 8వ వార్డు పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, 9వ వార్డు బీసు శ్రీకాంత్, 10వ వార్డు నల్ల మధు, 11వ వార్డు కారుపోతుల వెంకన్న, 12వ వార్డు మెంట రమణ నాగేష్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# గర్భిణీలకు శ్రీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం

**మోత్కూర్ మార్చి 06 ప్రభాతవార్త;**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం గర్భిణీల కోసం శ్రీమంతం, చిన్నారుల కోసం అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న మాట్లాడుతూ, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధిలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా 22 మంది గర్భిణీలకు శాస్త్రోక్తంగా శ్రీమంతం నిర్వహించగా, మూడు సంవత్సరాల వయస్సు గల 22 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం, ఆరు నెలలు నిండిన 9 మంది చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న మాట్లాడుతూ, గర్భిణీలు మరియు చిన్నారుల



ఆరోగ్య సంరక్షణే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. తల్లులు, పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సతీష్ కుమార్, సిడిపిఓ యామిని, అంగన్వాడి టీచర్లు ఎం. సునీత, కె. విజయ, పి. నర్సమ్మ, పి. సునీత, ఈ. రేణుక, అలివేలు మంగ, శ్రీ సుమలత, ఈ. మంజుల, సువర్ణ, సంగీత తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# క్రీడల పట్ల యువకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్**

**భువనగిరి రూరల్ మార్చి 6 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి సంసాద్ క్రీడోత్సవాలలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్, క్రీడ నిర్వాహన కమిటీ కో కన్వీనర్ పడమటి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కబడ్డీ టోర్నమెంట్స్ నిర్వహించారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ క్రీడల పట్ల గ్రామీణ యువ క్రీడాకారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత స్థానాలకు ఎదగాలని, క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి క్రీడాకారుడు ఉపయోగించుకొని జిల్లా స్థాయి నుండి, రాష్ట్ర స్థాయి, జాతీయ



స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గెలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, నల్ల నర్సింగ్ రావు, పట్నం కపిల్, చందా మహేందర్, యాది రెడ్డి, అచ్చయ్య, రత్నపురం బలరాం, కాశీనాథ్, సత్యనారాయణ, జానీ, కృష్ణ చారి, మల్లేష్, వేణుమాధవ్ మల్లారెడ్డి, ఉషా కిరణ్, వాలీబాల్ క్రీడాకారులు రాము, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు మోత్కూర్

**రూరల్ మార్చి 6 ప్రభాతవార్త**



మోత్కూర్ ఎక్సైజ్ కానిస్టేబుల్ గాపని చేసి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిపదిలీపై వెళ్తున్న వినోద్ సింగ్ కానిస్టేబుల్ కు మోత్కూర్ ఎక్సైజ్ కార్యాలయం సిఐ రవిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మోత్కూర్ ఎక్సైజ్ స్టేషన్లో కానిస్టేబుల్ గా తన పదవిని విజయవంతంగా పూర్తి చేసి అందరి మన్నలు పొందిన వినయ్ సింగ్ అందరికీ ఆదర్శంగా నిలుస్తాడని ఆయన సేవలను కొనియాడారు. హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది గురుతర తన బాధ్యతను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై పి సత్యనారాయణ, కె క్రాంతి, మరియు కానిస్టేబుల్ సుభాష్ రెడ్డి కానిస్టేబుల్ అజీత్ రెహమాన్, రమేష్ రెడ్డి వెంకటేశులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి



**బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త:**

యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో యువకులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తోర్పునూరి రవి, న్యాలపట్ల అజయ్, పొట్ట మంగమ్మ, నాయకులు రత్నని మల్లేష్, జంగయ్య, అంజి, మహేష్,




# శుభాకాంక్షలు చాలు.. గౌరవం ఇస్తే చాలు

**.క్యాలెండర్‌లోని తేదీ కాదు మహిళా దినోత్సవం.**
**నిర్ణయాధికారమే అసలైన సాధికారత.**
**మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి.**
**భౌతిక, డిజిటల్ భద్రత కల్పించినప్పుడే సార్థకత**

**.మోత్కూర్, మార్చి 06, ప్రభాతవార్త;**

మార్చి ఎనిమిది రాగానే ప్రపంచమంతా మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో కళకళలాడుతుంది. సామాజిక మాధ్యమాల్లో సందేశాలు వెల్లువెత్తుతాయి. వ్యాపార సంస్థలు ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తాయి. కానీ ఈ హడావుడి అంతా ముగిసిన తరువాత మహిళల జీవితాల్లో నిజంగా ఏమి మారుతోంది అన్న ప్రశ్న మాత్రం మిగిలిపోతుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది కేవలం ఒక రోజు వేడుక కాదు, శతాబ్దాలుగా సాగుతున్న సమానత్వ పోరాటానికి గుర్తు. మహిళా సాధికారత గురించి నేటి సమాజంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. అయితే సాధికారత అంటే కేవలం ఉద్యోగం చేయడం లేదా ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారడం మాత్రమే కాదు. తన జీవితానికి సంబంధించిన నిర్ణయాలను తానే తీసుకోగలగడం, తన ఆలోచనలకు విలువనిచ్చే వాతావరణంలో జీవించడం నిజమైన సాధికారత. గృహిణిగా ఇంటిని నడిపించే మహిళా శ్రమ కూడా దేశ ఆర్థిక వ్యవస్థకు సమానంగా తోడ్పడుతుందనే విషయాన్ని సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంది. వంటింటి గోడల మధ్య జరిగే ఆమె కృషి కనిపించకపోయినా, కుటుంబాన్ని నిలబెట్టే అసలైన బలం అదే. అయితే నేటికీ మహిళలపై అనేక ఆంక్షలు కొనసాగుతూనే ఉన్నాయి.. మహిళలకు గౌరవం అనేది ప్రత్యేకంగా ఇచ్చే బహుమతి కాదు. అది వారి హక్కు. ఆ హక్కును అంగీకరించడం సమాజపు బాధ్యత. మహిళా దినోత్సవం రోజున శుభాకాంక్షలు చెప్పడం కంటే, రోజువారీ జీవితంలో ఆమెకు సమాన గౌరవం ఇవ్వడం ఎంతో ముఖ్యమైనది. మార్పు బయట ప్రపంచంలో కాకుండా ముందుగా మన ఇళ్ల నుంచే ప్రారంభం కావాలి. ఆడపిల్లల కలలకు పరిమితులు పెట్టకుండా ప్రోత్సహించాలి. మహిళల విజయాన్ని వ్యక్తిగత విజయం కంటే సమాజ పురోగతిగా చూడాలి. శుభాకాంక్షలు చెప్పే ముందు, మన కుటుంబంలో ఉన్న మహిళలకు ఎంతవరకు గౌరవం ఇస్తున్నామో ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలి. అప్పుడే మహిళా దినోత్సవం క్యాలెండర్‌లోని ఒక తేదీగా మిగిలిపోకుండా, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. మహిళ అస్తిత్వాన్ని గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి సాధించిన సమాజంగా నిలుస్తుంది.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**మోత్కూర్, మార్చి 06 ప్రభాతవార్త;**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా ప్రత్యేకాధికారి, సీడీఎంఏ డిప్యూటీ డైరెక్టర్ సీహెచ్ జ్యోతి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులను సమయానికి పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పారిశుద్ధం, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించే విధంగా మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సతీష్ కుమార్, మేనేజర్ ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ఎదగాలి

**మిర్యాలగూడ,మార్చి 6 ప్రభాతవార్త**

ఆడపిల్లలు ఏ విషయంలోనూ మగ పిల్లలతో తక్కువ కాదని, ఆత్మస్థైర్యంతో చదివి ముందుకు సాగాలని ఎల్ఐసి మహిళా ఉద్యోగుల సంఘ నాయకురాలు పద్మజ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ మండలం ఆళ్లగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్ మాస్టర్ వీరయ్య అధ్యక్షతన, ఎంఈఓ ధర్మానాయక్ చేతుల మీదుగా పాఠశాల లోని విద్యార్థి నులందరికీ ప్లేట్లు గ్లాసులు అందజేశారు ఈ సందర్భంగా మరో గ్రంథాలయ ఉద్యమ కారుడు,రచయిత కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు మహిళా దినోత్సవ సందర్భంగా బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ



సందర్భంగా 50 మంది విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు అందజేయడం పట్ల బివి పద్మజ, సుజాత, పద్మ,స్వప్న, రోజలిన్, ఊర్మిళలను పాఠశాల తరపున మనోహరీ, జ్యోతి, కల్పన హెడ్మాస్టర్ వీరయ్య, ఏం యు ధర్మానాయక్ లు అభినందించారు.

# మున్సిపాలిటీ ని రోల్ మోడల్ గా అభివృద్ధి చేస్తా

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, మార్చి 6. ప్రభాతవార్త:.**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రజలందరూ,వార్డ్ కౌన్సిలర్లతో పాటు రాజకీయాలకతీతంగా ప్రజా భాగస్వామ్యంతో మున్సిపాలిటీని రోల్ మోడల్ గా ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ నిర్వహణలో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, పుర చైర్మన్ చిలుకూరి సుధా బాలు లతో కల్సి ఆయన మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో పది వారాలలో 10 శాఖలపై ప్రగతి పథంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రతి ఒక్కరు విజయవంతం చేసేలా కృషి చేయాలన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకొని మ హిళా దినోత్సవ సందర్భంగా పట్టణంలోని అన్ని వార్డులలో గల ప్రజల సౌకర్యార్థం వారికవసరమైన జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను బి ఎల్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం 29వ వార్డ్ కాంగ్రెస్



కౌన్సిలర్ జావిద్ ను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పుర వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్, డి ఈ వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్లు మలగం రమేష్, దేశిడి శ్రీజ శేఖర్ రెడ్డి, నూకల కవిత, అడావత్ అశోక్ నాయక్,షబానా బేగం అయూబ్, ఆరిపాలఅబ్దుల్లా, దైద సోముసుందర్, ఆంగోతు చక్రి నాయక్, గంగుల బిక్షం యాదవ్, పొదిల నిక్షి త్ యాదవ్, ఆవట శ్రీనివాస్, ఆర్ ఓ జ్ఞానేశ్వరి, మెప్మా టి ఏ బక్కయ్య , అధికారులు తదితరులున్నారు.

## పట్టణ ప్రగతికి కౌన్సిలర్లు సంసిద్ధులు కావాలి

**మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త**

పట్టణ ప్రగతికి పురపాలక పరిధిలో ఉన్న కౌన్సిలర్లు అందరు పార్టీ ల కతీతంగా సంసిద్ధులు కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మిర్యాలగూడ కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు పూర్తిగా పరిష్కారమే లక్ష్యంగా అధికారులు ప్రజా ప్రతినిధులు 90 రోజుల ప్రణాళికతో పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేద్దాం అని పిలుపునిచ్చారు. అదేవిదంగా 48 మంది వార్డు సభ్యులతో ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి వార్డు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంతో పాటు రెండేళ్ల అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. 29వ వార్డ్ కౌన్సిలర్ జావిద్ చేత కమిషనర్ శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించగా పరిచయ కార్యక్రమం అనంతరం నూతన సభ్యుల సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్



చిలుకూరు సుధా బాలు, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డి ఈ వెంకన్న, కౌన్సిలర్లు నూకల కవిత, దేశిడి శ్రీలేఖశేఖర్ రెడ్డి, దైద సొంసుందర్, మలగం రమేష్, అడావత్ అశోక్ నాయక్, ఆంగోతు చక్రి నాయక్, ఇలియాస్, గంగుల బిక్షం యాదవ్, గడ్డం దీపిక విజయ్, బంటు పద్మ లక్ష్మీ నారాయణ,కోడి రెక్క భవాని ఇంద్ర కుమార్, ఎర్రమళ్ళ దినేష్, పొదిలి నిక్షి త్ యాదవ్, గుడిసె జానకమ్మ దుర్గ ప్రసాద్, ఎర్ర శీను, బంటు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఉచిత సేవలు అందించి మన్ననలు పొందాలి

**సూర్యాపేట టౌన్, మార్చి 06, ప్రభాతవార్త**

:పేద ప్రజలకు ఉచిత సేవలు అందించి మన్ననలు పొందాలి అని ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వీణా రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చిన్నారి పిల్లల హాస్పిటల్ ప్రారంభించి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో హైదరాబాద్ కు వెళ్లకుండా సూర్యాపేట లో అన్ని వసతులతో అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందుబాటులో ఉండడం అభినందనీయమన్నారు.సూర్యాపేట వ్యాపార రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతోందనీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు క్యాంపు లు ఏర్పాటు చేసి ఉచిత వైద్యం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో 44 వ వార్డు కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు, కొండపల్లి



దిలిప్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు రావుల రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, నారాయణ ప్రవీణ్ రెడ్డి, నాగేల్లి అరుణ్, 44 వ వార్డు ప్రముఖులు వీరయ్య, బంధు శ్రీధర్,రాజా రమేష్ నాయక్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత పౌరులుగా ఎదగాలి



**మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త**

విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత పౌరులుగా ఎదగాలని ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బిక్షపతి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం జప్తి వీరప్ప గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025 26 విద్యాసంవత్సరం నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం లో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో కొవ్వొత్తి లాగా వెలుగుతూ సమాజ చైతన్యానికి ప్రయత్నం చేస్తూ మంచి పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య యాదవ్, దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాసరెడ్డి, జల్ రామ్, చంద్రకళ, రవి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందచేత



**మాడుగులపల్లి, మార్చి 06ప్రభాతవార్త**

మండలంలోని కల్వల పాలెం గ్రామానికి చెందిన పన్నీరు అనంత లక్ష్మి మ్మ (40) అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి 5000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందచేసిన సర్పంచ్ చిట్యాల సునీత దానియేలు.మృతురాలి కుటుంబ సభ్యులకు, బందువులకు స్థానిక శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి సహకారం తో దాదాపు 100మందికి ఈశ్వర బంధం కింద భోజనాలను అందచేశారు. వారి వెంట ఉప సర్పంచ్ కేసాని ప్రభాకర్ రావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చింత కాయల సతీష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సురేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు చిట్యాల యల్లయ్య, కేసాని రంగా రావు, తిరుగుడు సోమయ్య కొమ్ము, బిక్షం, చింత కాయల సంతోష్ తదితరులున్నారు.

## ఇఫ్తార్ విందులతో సోదరభావం

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త**



ఇఫ్తార్ విందులతో హిందూ ముస్లింల మధ్య సోదరభావం పెరుగుతుందని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణం లోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రవక్త ఆదేశాల మేరకు ముస్లిం లు భక్తి భావమ్ పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇబ్రహీం, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు అహ్మద్ ఖాన్, పసుపులేటి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ సన్నాహక సమావేశం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 6, ప్రభాత వార్త :** హుజూర్ నగర్ నియోజకవర్గ ఆర్యవైశ్య నియోజకవర్గ, పట్టణ మండల సన్నాహాక సభ సమా వేశం శుక్రవారం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి సత్రం లో నిర్వహించారు. ఈ సమావే శంలో హుజూర్ నగర్ పట్టణ, హుజూర్ నగర్ నియోజకవర్గ మండల ఆర్య వైశ్య మహాసభ ఎన్నికల నిర్వహణకు సంబంధిం చి 5 గురు సభ్యులతో నియోజ కవర్గ సమన్వయ కమిటీ ఆధ్వ ర్యంలో ఎన్నికల సన్నద్ధత ఈ సమావేశానికి సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు అధ్య క్షత వహించారు. ఈ సందర్భం గా పలువురు నాయకులు, నిర్వాహకులు నియోజకవర్గం లోని అందరు ముఖ్యులతో చర్చించి త్వరలో నూతన కమి టీల ఎన్నిక నిర్వహించాలని సభలో తీర్మానం చేశారు. ఈ సమావేశం లో ఆర్యవైశ్య సం ఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శు లు ఒరుగంటి



నరసింహారావు, పోలిశెట్టి నరసింహారావు, సీని యర్ ఆర్యవైశ్య సంఘ నాయ కులు కుక్కడపు రామ్మోహన్ రావు, గజ్జి ప్రభాకర్ రావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్య క్షులు అనంత రాములు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గ నైజింగ్ కార్యదర్శి పేరూరి అశో క్ కుమార్ జిల్లా మహిళా అధ్య క్షురాలు గరిణే ఉమా శ్రీధర్ సమ న్వయకర్తలు గెల్లి రవి, ఒరుగం టి నాగేశ్వరరావు, దాస నాగేశ్వ రరావు, బచ్చు రామారావు, మ ట్టపల్లి శ్రీమన్నారాయణ పలు వురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 6, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ పట్టణంలో అర్హులైన పేదలందరికీ రాజకీయ పార్టీలకు అతీతంగా ఫణిగిరి గట్టు మోడల్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు కేటా యించాలని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్ కే హసన్ మి యా, గాజనబోయిన సైదులు లు కోరారు. శుక్రవారం ఆర్డీవో వి శ్రీనివాసులు కు ఆ పార్టీ ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో మంది కూలి, కర్షక పేద లు సొంత ఇల్లు లేక ఎన్నో సంవ త్సరాలుగా నానా ఇబ్బందులు పడుతున్నారని పైరవీలకు తా వు లేకుండా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు లబ్ధిదారులు ఎంపికలో నిజా యితీగా పారదర్శకం గా ఉండి పేదలకు సొంత ఇల్లు కల్పించేం దుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు ములకలపల్లి మట్ట య్య, లక్ష్మళ్ళ రమేష్, తోట ఆకాష్, లక్ష్మల్ల రాజేష్, కోడి మధు, సుధీర్, బండారు మహే ష్ పలువురు కార్యకర్తలు పాల్గొ న్నారు.

## ప్రణాళిక బద్ధంగా విద్యనభ్యసించాలి

### హుజూర్ నగర్ సిఐ చరమందరాజు



**నేరేడుచర్ల మార్చి 6 ప్రభాతవార్త** విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా విద్యనభ్యసించాలని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు సూచించారు. శుక్రవారం నేరేడుచర్ల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పది పరీక్షలు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష పాడ్లు, పెన్నులు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. సమయ పాలనతో కూడిన ప్రణాళిక, ఆరోగ్యకరమైన ఆహారం తగినంత నిద్ర ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చునన్నారు. మీ సామర్థం పై నమ్మకం ఉంచి చదివిన అంశాలను తరచుగా రివిజన్ చేసుకోవడం ద్వారా సులభంగా పరీక్షలు రాయవచ్చునని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రవీందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

**నేరేడుచర్ల మార్చి 6 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలంలోని బోడలదిన్నె గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ. 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచి వంగాల సుజాత శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఎన్నుకున్నారని వారి నమ్మకాన్ని నిలబెట్టి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వంగాల మట్టారెడ్డి పంచాయతీ కార్యదర్శి కోన పద్మ వార్డు సభ్యులు గోలి రాములు, ముంత సైదులు నాయకులు వంగాల జ్ఞానేశ్వర్ రెడ్డి మాతంగి రామకృష్ణ, కొత్తపల్లి జానీ కత్తి విగ్నేశ్వర్ రెడ్డి కొత్తపల్లి సీమోను కొత్తపల్లి రాములు కొత్తపల్లి సైదులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ర్యాలీ

**నేరేడుచర్ల మార్చి 6 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నేరేడుచర్ల పట్టణంలో మున్సిపల్ చైర్పర్సన్ కొణతం చిన్న వెంకటరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు మున్సిపల్ సిబ్బందితో కలిసి మున్సిపల్ కార్యాలయం నుండి స్థానిక ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రణాళిక కార్యక్రమాల ద్వారా చేపట్టాల్సిన పనులను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. 99 రోజుల ప్రణాళిక ద్వారా పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొని ఆయా వార్డుల్లో అవసరమైన పనులను ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పట్టణ ప్రణాళికలో రూపొందించిన పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రతి ప్రాంతంలోనూ అవసరమైన పనులను ప్రాధాన్య క్రమంలో ప్రణాళికలు రూపొందించేందుకు మున్సిపల్ కౌన్సిలర్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలని కోరుతూ ప్రతిజ్ఞ చేయించారు.కౌన్సిల్ సభ్యులు నన్నె పంగ శ్రీనివాస్, జ్యోతి వాస, ఇంజమూరి శ్రీకాంత్ , ఇంజమూరి వెంకటమ్మ, షేక్ షాహీన్, బొలిశెట్టి లక్ష్మయ్య, అర్రూరి విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ తాళ్ళ సురేశ్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.




## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 6, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యం లో శుక్రవారం 20వ వార్డ్ లో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ 99 రోజుల ప్రజా పాల న ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా 20 వ వార్డులో ప్రత్యేక పారిశు ధ్య, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో వైస్ ఛైర్మన్ తన్నీరు మల్లిఖా ర్జున రావు కమిషనర్ బి. శ్రీనివా స్ కౌన్సిలర్లు, కార్యాలయ, మె ప్మా సిబ్బంది, పారిశుధ్య కార్మికు లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి..

**హుజూర్ నగర్ రూరల్, మార్చి 6 ,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు పని తీరును గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించి శుభ్రమైన ఆహారం అందించాలని సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు.అదే విధంగా 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని వారు ప్రారం భించారు. అందులో భాగంగా మొదటి రోజు గ్రామపంచాయతీ కార్యా లయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. బూరుగడ్డ గ్రామాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య , కార్యదర్శి పద్మ ,వార్డు మెంబర్లు బత్తిని వీరమ్మ సర్వయ్య ,గంజాయి నాగమణి నాగరాజు ,గూడెపు ఆండాలు శంభయ్య ,గువ్వల ఆంజనేయులు,సోమగాని ఉపేంద్ర నాగేశ్వరావు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా సంకష్టహర చతుర్థి అభిషేకములు, అర్చనలు

**మేళ్ళచెరువు మార్చి 06 ప్రభాతవార్త:** స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో గురువారం సంకష్టహర చతుర్థి సంధర్భముగా గణపతిస్వామివారికి అభిషేకములు, అర్చనలు, హారతులు, గణపతిహోమములు, శ్రీస్వయంభూ శివలింగమునకు మహాలింగార్చన, పలుపూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మండలములోని పలు దేవాలయాలలో సంకష్టహర చతుర్థి పూజాకార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో పెండ్లి లచ్చయ్య, నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, కొండారెడ్డి, నర్సింహారెడ్డి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**రఘునాథపురం పిఎస్‌లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు..**

**రాజాపేట మార్చి 6 ప్రభాతవార్త** రాజాపేట మండలం రఘునాథపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగ వెంకట నర్సమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, చిన్న గౌరాయపల్లి సర్పంచ్ భోగ లక్ష్మీనారాయణ మండల విద్యాధికారి చందా రమేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలకు క్రమశిక్షణ అనేది ముఖ్యమని, క్రమశిక్షణ చిన్నతనం నుండే అలవాటు చేసుకోవాలని, బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా దోర్నాల సహజ, పార్లమెంట్ సభ్యులుగా శెట్టి కార్తికేయ,శాసనసభ్యులుగా గొర్ల వరుణ్ తేజ్,కలెక్టర్ గా శెట్టి సాయి తేజ, జిల్లా విద్యాశాఖ అధికారిగా బీతోజు బిందు, డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా సామల గౌతమ్ కృష్ణ, మండల అభివృద్ధి అధికారిగా మ్యాక మైత్రి, మండల విద్యాధికారిగా ఎలగందుల ప్రణవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా వడ్లకొండ ప్రణీత,



సర్పంచిగా పసుల దయాశంకర్ బాలాజీ, ఏపిపిసి చైర్మన్ గా భోగ సాత్విక, డాక్టర్లుగా చెన్న సారిక, శెట్టి నవ్యశ్రీ, సిఆర్పి గా గొరకంటి ప్రణవి, టీచర్లుగా ఉష, హర్షవర్ధన్, వేదశ్రీ, సిరి, శశాంక్, హారిక, నందిని, వర్షిని, నవదీర్ సింహ, శ్రీవాణి, లాభశ్రీ, వైష్ణవి, శిరీష, పిఈటిగా కొండం ప్రతీక్, గన్ మెన్ లుగా రిత్విక్ సాయి, మహావీర్, రోహిత్, పర్సనల్ అసిస్టెంలుగా అఖిల్, హర్షవర్ధన్, వరుణ్ తేజ్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కలకుంట్ల కవిత ఉపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి, ఎలగందుల వెంకటేష్, జూకంటి కరుణాకర్, చింతకింది శ్రీనివాస్, కీర్తి సరిత, ఇండ్ల రామచందర్ తదితరులు పాల్గొన్నారు. తమ పాత్రలకు న్యాయం చేసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ ఎంఈఓ చందా రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు




# యాదగిరిగుట్ట పట్టణాన్ని సుందరీకరణ చేయడమే లక్ష్యం

**: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



**యాదగిరిగుట్ట మార్చి 7 (ప్రభాతవార్త ):** యాదగిరిగుట్ట పట్టణాన్ని పరిశుభ్రంగా చేసి సుందరీ కరణ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ చేయమని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా ఆయన పట్ల పరిధిలోని యాదగిరిపల్లి 2వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమం లో భాగంగా వార్డు సభ్యులందరితో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ కార్మికుల తో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించిం దని ఆయన తెలిపారు. పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన, అభివృద్ధి చెందిన యాదగిరిగుట్టను నిర్మించ గలమని పేర్కొన్నారు. ప్రతి వార్డులో పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజలు కూడా పరిశుభ్రతపై అవగాహన కలిగి చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సహకరించాలని కోరారు.ప్రజల సమస్యల పరిష్కారం, పట్టణ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాణి భరత్ గౌడ్ వైస్ చైర్మన్ బర్గర్ రామ్ చందర్ కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ బోడ రాధా, మధు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**ఆలేరు, మార్చి 6, ప్రభాతవార్త:**



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా స్వావలంబన సాధించి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆలేరు పట్టణంలోని ఇందిరా కాంగ్రెస్ భవనంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆరోగ్య రక్షణ కోసం"హెల్త్ మిషన్ 100" కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచితంగా 30 రకాల వైద్య పరీక్షలు, ఆరోగ్య తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ ఇందిరా మహిళా శక్తి వంటి పథకాల ద్వారా రుణాలు, శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఆరోగ్య భద్రత వంటి సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు చేస్తున్నట్లు వివరించారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారికి సమాన హక్కులు అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఇన్చార్జిలు కృష్ణవేణి మోనిక, స్టేట్ సెక్రటరీ పావని, మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి, కౌన్సిలర్లు. మరియమ్మ. సరిత. నీరజ. మాజీ కౌన్సిలర్ శమంత, జిల్లా కమిటీ మెంబర్స్ నీరజ కవిత పరంజ్యోతి పుష్ప సిద్ధి లక్ష్మి మండల్ పట్టణ అధ్యక్షులు దీప. మమత. రేణుక ఝాన్సీ. పాము అనిత డి కవిత శ్రీలత సోనీ, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంగా చీరలు నేస్తున్న మాడురి హరితకు ఘన సన్మానం....

**బిజెపి నేతలచే ప్రశంసలందుకున్న రఘునాథపురం మహిళ...**

**రాజాపేట, మార్చి 6 ప్రభాతవార్త** బిజెపి ఆధ్వర్యంలో రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన నేత కార్మికురాలు మాటూరి హరిత కు శుక్రవారం పలువురు ప్రముఖులు సన్మానించి అభినందించారు. సోమాజి గూడలో బీజేపీ రాష్ట్ర మహిలా మోర్చా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. హైదరాబాద్ సోమాజిగూడలోని హోటల్ కత్రియాలో డా. శిల్పా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామీణ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న అనిముత్యాలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు , డీకే అరుణ ముఖ్య అతిథి డిల్లీ ఎంపీ బన్సల్ స్వరాజ్ ల చేతుల మీదుగా సన్మానించడం నిజంగా గర్వకారణమని బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి చంద్ర అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన మాడురి హరిత స్వయంగా చీరలు



నేస్తూ తన ప్రతిభను చాటుకుంటుండగా, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు అందుకున్న మోంటనీర్ పడమటి అన్విత రెడ్డి ని రాష్ట్ర మహిలా మోర్చా గుర్తించి సన్మానించడం యాదాద్రి జిల్లాకు గర్వకారణమని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షరాలు మాధురి చంద్ర హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కుమ్మరిండ్ల లక్ష్మి, లక్కాకుల మాధవి, శేషత్వం అర్చన, సకినాల స్వాతి, తోటకూరి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**మోటకొండూర్, మార్చి 06 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్ర వారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సోమయ్య అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు,కలెక్టర్ గా కే. జ్యోత్స్న, ఎమ్మెల్యే గా బి. హర్షవర్ధన్, డి ఇ ఓ గా బి. ప్రదీప్, ఎం ఈ ఓ గా బి. జగదీష్, ఇతర విద్యార్థులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం మండల స్థాయిలో ఉత్తమ వి వో ఏ గా అవార్డు పొందిన పి. థామసమ్మ ను శాలువాతో ఆమెను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. పరమేశ్వర్,పి. అనురాధ , ఏ ఏ బి సి చైర్మన్ బీస భార్గవి , గ్రామ వి వో ఏ అధ్యక్షులు పి. థామసమ్మ , అంగన్వాడీ టీచర్లు వి. లలిత, ఎం. భాగ్యలక్ష్మి , ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉపాధి కోసం కుట్టు మిషన్ ట్రైనింగ్ ప్రారంభం

**ఆలేరు, మార్చి 6, ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో ఆరుట్ల కమల దేవి–రామచంద్ర రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి కల్పన లక్ష్యంగా కుట్టు మిషన్ ట్రైనింగ్ క్లాసులను ఆరుట్ల సుశీల దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు కుట్టు మిషన్ శిక్షణ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మార్కెట్లో లభించే రెడీమేడ్ దుస్తులపై ఆధారపడకుండా మహిళలు స్వయంగా నాణ్యమైన బట్టలను కుట్టి ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు కుటుంబ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో



ఆరుట్ల కమల దేవి, రామచంద్ర రెడ్డి చేసిన త్యాగాలను గుర్తు చేశారు. పేద ప్రజల కోసం"దున్నేవాడికే భూమి కావాలి", వెట్టి చాకిరి నిర్మూలన కోసం భుజాన తుపాకి ఎత్తుకొని ప్రజలను చైతన్య పరిచిన వారి పోరాటం నైజాం ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, గ్రామ సర్పంచ్ మొగలగని నర్సింహులు , ఉప సర్పంచ్ సైదాపురం మోనిక సురేష్, వార్డు సభ్యులు కందుల మధు, సిరిగిరి నవీన్, కారే రాజు, కందుల వినోద్, విబికె మొగలగని యమున, మహిళా సంఘం అధ్యక్షురాలు కందుల కౌసల్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళా శ్రీ శక్తి భవనానికి శంకుస్థాపన

మోతె, మార్చి 6 ప్రభాత వార్త.

.మోతె మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో మహిళా శ్రీ శక్తి భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ యాతాకుల విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా శక్తి భవనం నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సమావేశాలు, కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అందరూ



కలిసి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దుశ్శర్ల ఉపేందర్ , వార్డు మెంబర్లు,గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.




## హెచ్.పి.వి టీకా మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచం

సూర్యాపేట, మార్చి 6, (ప్రభాత వార్త)



:సూర్యాపేట జిల్లాలో హెచ్.పి.వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని రేపటి (మార్చి 8) నుండి ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. పెండెం వెంకట రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఈ టీకా అందించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో సుమారు 11,96,409 మంది జనాభాలో 14–15 సంవత్సరాల బాలికలు సుమారు 11,964 మంది (దాదాపు 1!!) ఉన్నట్లు పేర్కొన్నారు. వారికి హెచ్.పి.వి వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఈ టీకా సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ కంఠ క్యాన్సర్) నివారణకు ముఖ్యమైనదిగా భావిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 01 ఏప్రిల్ 2011 నుంచి 31మార్చి2012 మధ్య జన్మించిన బాలికలకు టీకా ఇవ్వనున్నట్లు వివరించారు. టీకా కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ఎన్‌జీవో ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి బాలికకు 100!! టీకాలు అందేలా తల్లిదండ్రులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మోతె..మార్చి 6 ప్రభాత వార్త...

మండలంలోని గోల్ తండా గ్రామానికి చెందిన ధరావత్ హరిజ గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతని కుటుంబ సభ్యులను ఆయన తోటి పదవ తరగతి స్నేహితులు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. తోటి మిత్రుడిని కోల్పోవడం ఎంతో బాధాకరమని వారు తెలిపారు. హరిజ పిల్లల భవిష్యత్ చదువుల కోసం తమవంతు సహాయం అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అలాగే రోడ్డు ప్రయాణం చేసే సమయంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంపాటి దిలీప్ కుమార్, గోపగాని రమేష్, సోమగాని శంకర్, గోపగాని శ్రీను, వెంకన్న, జానీపాషా, ఉపేందర్, కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి గణేష్ కు తెలంగాణ సారస్వత పరిషత్ ధర్మనిధి సాహితీ పురస్కారం

సూర్యాపేట టౌన్, మార్చి 06, ప్రభాతవార్త:



తెలంగాణ సారస్వత పరిషత్ ప్రతి ఏటా వివిధ రంగాలలో ప్రముఖులకు ప్రదానం చేసే ధర్మనిధి సాహితీ పురస్కారం సూర్యాపేట జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, సాంస్కృతిక కార్యకర్త పెద్దిరెడ్డి గణేష్ కు ప్రకటించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి పాటుపడిన ప్రముఖుల పేరు మీద ఇచ్చే ఈ ధర్మనిధి పురస్కారం. బూర్గుల రంగనాథరావు పేరున పెద్దిరెడ్డి గణేష్ కు ఇస్తున్నట్లు తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి జె. చెన్నయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉగాది పురస్కారాల్లో భాగంగా ఈ పురస్కార ప్రదానం ఈనెల 17 సాయంత్రం పరిషత్ కార్యాలయం హైదరాబాద్ లో, రాష్ట్ర ప్రముఖుల సమక్షంలో అందజేయనున్నట్లు ఆయన తెలిపారు

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాశన కార్యక్రమం

మోతె మార్చి 6 ప్రభాత వార్త.



...మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాశన కార్యక్రమంతో పాటు నెలవారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఇంద్రాల సుప్రజ శ్రీనివాస్, ఉపసర్పంచ్ అర్వపల్లి గణేష్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అంగన్వాడీ టీచర్ నాగమణి, మధు , చింతలపాటి రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, అంగన్వాడీ సేవల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

## ఇంటర్ పరీక్షలకు 242 మంది విద్యార్థులు

సూర్యాపేట, మార్చి 6, ప్రభాతవార్త :

సూర్యాపేట జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్, డీఐఈఓ వి.భాను నాయక్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన మ్యాథ్స్ 2 బి, జువాలజీ, హిస్టరీ పరీక్షలకు జిల్లాలో మొత్తం 7010 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, అందులో 6768 మంది హాజరైనారు. జనరల్ కోర్సుకు చెందిన 5544 మందిలో 5404 మంది, వొకేషనల్ కోర్సుకు చెందిన 1466 మందిలో 1364 మంది పరీక్షలకు హాజరయ్యారని అధికారులు వెల్లడించారు. మొత్తం 242 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షలకు హాజరు శాతం 96.54 శాతంగా నమోదైనట్లు తెలిపారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, అవాంఛనీయ ఘటనలకుకూడా, చోటుచేసుకోలేదని పేర్కొన్నారు.

## తడి పొడి చెత్తలను వేరువేరుగా అందించాలి

సూర్యాపేట టౌన్, మార్చి 06, ప్రభాతవార్త:



తడి పొడి చెత్తలను వేరుచేసి ప్రతి వీధిలోకి వచ్చే ఆటోలకు ప్రజలు అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి కోరారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 42వ వార్డు ఇందిర పార్కు వద్ద ప్రజాపాలన ప్రగతి పాలనలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి ఇంట్లో రెండు రకాల చెత్తను తప్పనిసరిగా వేరు చేస్తేనే దాన్ని మళ్లీ ఉపయోగంలోకి తెచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా వర్మి కంపోస్టులను వినియోగించుకోవాలని అన్నారు. చెత్తను డ్రైనేజీ, మోరీ, బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, శానిటైజర్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, కౌన్సిలర్ అంగిరేకుల నాగార్జున, వార్డు ఆఫీసర్ సాయి ప్రణతి, వార్డు జవాన్ వెంకన్న, ఉప్పుల శ్రీనివాస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నూతనకల్..మార్చి 06 ప్రభాతవార్త...



ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారిని డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని గుండ్లసింగారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు స్థావరాలు ఏర్పాటు చేసుకొని వ్యాప్తి చెంది అవి కుట్టడం వలన మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలి ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతాయని వేడివేడి ఆహార పదార్థాలు తీసుకుని కాచి వడబోసిన నీరును త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్ పాఠశాల ప్రత్యేక అధికారి మాధవి వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులున్నారు.

## రామన్నగూడెం పాఠశాలలో వైభవంగా స్వపరిపాలన దినోత్సవం

జాజిరెడ్డిగూడెం మార్చి 06(ప్రభాత వార్త):



జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా వివిధ పాత్రలను పోషిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించి మెమెంటోలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవిందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ, రిటైర్డ్ హెచ్ఎం ధర్మయ్య, ఉపాధ్యాయులు వెంకన్న, సుధా, అంగన్వాడీ టీచర్ పుష్పలత, ఏఎన్ఎం గిరిజ, ఆశా కార్యకర్త శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ప్రారంభం

జాజిరెడ్డిగూడెం మార్చి 06 (ప్రభాత వార్త):





ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం మొదటి రోజు శుక్రవారం మండలంలోని గ్రామపంచాయతీలలో ప్రారంభమైంది. కార్యక్రమం ప్రారంభ సందర్భంగా కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేకంగా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను క్లియర్ చేయడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ పల్లవు ఝాన్సీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రారంభించి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు

# పారిశుద్ధ్యరంగంలో మున్సిపాలిటీని ఆదర్శంగా నిలుపుదాం

**చౌటుప్పల్ పట్టణ అభివృద్ధి మరియు స్వచ్ఛతకై 99 రోజుల ప్రణాళిక ప్రారంభం**

చౌటుప్పల్, మార్చి 6ప్రభాతవార్త తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక (ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక) చౌటుప్పల్ పురపాలక సంఘంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డిలు కొత్తగా ఏర్పడిన కౌన్సిల్ బృందం, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. పట్టణాల సమగ్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందేశం ద్వారా పిలుపునిచారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికుల చేత పట్టణ పరిశుభ్రత, అభివృద్ధిపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పావని మాట్లాడుతూ అందరి సహకారంతో చౌటుప్పల్ పట్టణాన్ని అభివృద్ధి దిశలో నడిపిద్దామన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఖిస్వచ్ఛ చౌటుప్పల్ఖి సాధనకై శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న చౌటుప్పల్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.



అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ, తమ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పారిశుధ్య విభాగం అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి ప్రతిజ్ఞ కార్యక్రమం అనంతరం తంగడపల్లి ఐదో వార్డు బ్రహ్మంగారి గుడి దగ్గర ఉన్నటువంటి రోడ్లను శుభ్రం చేసి, శత కుప్పను పూర్తిగా తొలగించడం జరిగింది, పరిసర ప్రాంత ప్రజలకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం అని కమిషనర్ గారు తెలియజేయడం జరిగింది.

## యువ క్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం

**బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త:**

గ్రామీణ యువ క్రీడాకారులను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు డాక్టర్ బుర్ర నర్సయ్య గౌడ్ అన్నారు. మండల పరిధిలోని గూడూరు బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాల ఆవరణలో జరిగిన పార్లమెంట్ స్థాయి ప్రధానమంత్రి సంసద్ క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్టులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని వెలుగులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవాలు జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు నరోత్తం రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, చందా మహేందర్ గుప్తా, అక్షయ గౌడ్, బోనగిరి మండల అధ్యక్షులు చిరిక సురేష్



రెడ్డి, జిల్లా ఓబీసీ కార్యదర్శి పసులది రామచందర్, మండల అధ్యక్షులు భువనగిరి సదానందంగౌడ్, భువనగిరి టౌన్ అధ్యక్షులు రత్నపురం బలరాం, మండల క్రీడా కేల్ కన్వీనర్ సురకంటి హరిప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస రెడ్డి, దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం భవనానికి ఫ్యాన్లు అందదాత

**ఆత్మకూరు ఎం మార్చి 6 ప్రభాత వార్త.**



రజక సంఘం భవనానికి ఫ్యాన్లు అందజేస్తున్న దాత స్వామి. ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో రజక సంఘం భవనానికి ఎలిమినేటి వెంకటయ్య స్మారకార్థం వారి కుమారులు స్వామి మచ్చ గిరి శుక్రవారం నాడు ఐదు ఫ్యాన్ అని సంఘానికి అందజేశారు అనంతరం దాతలను రజక సంఘం ఆధ్వర్యంలో వారిని సన్మానించారు ఈ కార్యక్రమం లో రజక సంఘం అధ్యక్ష కార్యదర్శులు మురళి పైళ్ల ప్రశాంత్ మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ నాయకులు ఏ నగేష్, ఏ ఏలేందర్ స్వామి సత్తయ్య రాములు ఉప్పలయ్య చంద్రయ్య అభినయ్ నితిన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక వైద్య శిబిరాల ప్రారంభం

**అడ్డగూడూరు, మార్చి 6 ప్రభాత వార్త:**



✓ ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పూజారి వనజ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మనోహర్ ప్రారంభించారు. ఈ నెల 6 నుండి 31 వరకు జిల్లాలోని ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రత్యేక ఆరోగ్య సేవలు అందిస్తామని డీఎంహెచ్ఓ తెలిపారు. స్పెషలిస్ట్ వైద్యులు మహిళలు, పిల్లలు, వృద్ధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అవసరమైన వారిని భువనగిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ యశోద, డాక్టర్ వీణ, డాక్టర్ భార్గవి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు వరం

**బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త:**

మండలంలోని పడమటి సోమారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో గుర్రం సురేందర్ రెడ్డి మొదటగా ఇంటి నిర్మాణం పూర్తిచేసి శుక్రవారం నూతన గృహప్రవేశం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి పథకం ఇల్లు లేని నిరుపేద ప్రజల కలను సాకారం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆల్వ రామకృష్ణారెడ్డి, ఆలేటి రాంకొండల్ రావు, గందు విజయలక్ష్మి కృ,దాసరి చంద్రకళ, నాయకులు ఆల్వ వీరారెడ్డి, యర్రబోతు శ్రీనివాస్, కుంభం భాస్కర్, తలబోయిన కృష్ణ, గందు



అంజయ్య, దాసరి బస్వయ్య, ఎర్రుల పరమేష్, గందు రాజు, ఆల్వ బలవంతరెడ్డి, సందిగారి చందు, తోట మహేష్, జేమ్మిగారి సంతోష్ మరియు లబ్ధిదారుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## సమీకృత వ్యవసాయంపై రైతులకు అవగాహన

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 6ప్రభాతవార్త**

వ్యవసాయం ద్వారా రైతులు అదనపు రాబడిని పొందవచ్చని శాస్త్రవేత్త శ్రీలత పేర్కొన్నారు. మండలంలోని నారాయణపురం గ్రామంలోని రైతు వేదికలో ఆత్మ (తిగిలీతి) సౌజన్యంతో రైతులకు సమీకృత వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో యాజమాన్య పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, నాచురల్ ఫార్మింగ్, నానో యూరియా, ఆయిల్ ఫామ్, వరిలో మంచి విత్తనాలు గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి పూజ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం, వివిధ రకాల పంటలు యాజమాన్య పద్ధతులు వివిధ పంటల సాగులపై రైతులకు వివరించారు. రైతుల సందేహాలను ఈ సందర్భంగా నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సైదులు, శివ, స్వప్నిక, శశిబిందు, అనురాధ, సీఆర్పీలు, రైతులు మరియు డీలర్లు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి చేయూత

**మోతె..మార్చి 6 ప్రభాతవార్త**



..మండల పరిధిలోని సిరికొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి కందుల విజయాకర్ తన తండ్రి జ్ఞాపకార్థం రూ.15 వేల విరాళాన్ని విజయాకర్ తల్లి ఆధ్వర్యంలో పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కే గోపాలరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు కలిసి సహకరించాలని కోరారు. దీంతో పాఠశాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దవచ్చు అనితెలిపారుఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీను, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, గోవర్ధన్, రాంబాబు, సాజిత్, రమేష్, పీడీ మేడం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**మోతె మార్చి 6 ప్రభాతవార్త..**



స్వామి వివేకానంద యువజన ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 60 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నులు, స్వామి వివేకానంద స్ఫూర్తి పుస్తకాలు అందజేయడం జరిగింది. దీంతో పాఠశాల సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ క్రాంతి కుమారి, హైస్కూల్ హెచ్ ఎం శోభా భాయ్, ఎడమ గంగాధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కందిబండ గోపి, కొమ్ము లింగరాజు, బొక్క సతీష్ రెడ్డి, గుండా నాగేశ్వరరావు, వి. పూర్ణా చారి తదితరులు ఉన్నారు.

# మూసీ ప్రక్షాళన, గోదావరి జలాల వినియోగంపై డిపిఆర్ ప్రకటించాలి

**ప్రజా పోరాటాల ద్వారానే అభివృద్ధి సాధ్యం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్**



**భువనగిరి రూరల్ మార్చి 6 ప్రభాతవార్త**

జిల్లాలోని ప్రజా సమస్యలపై మార్చి 8 నుండి 31 వరకు ఇంటింటికి సిపిఎం ద్వారా సమస్యలు అధ్యయనం చేసి గ్రామీణ ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ తెలిపారు. శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి హాజరై మాట్లాడుతూ జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని పాలకులు మారుతున్నా జిల్లా అభివృద్ధిలో మాత్రం పురోగతిలో లేదని అన్నారు. జిల్లా ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న మౌలిక సమస్యలు ఎందుకు పెండింగ్ లో ఉన్నాయో జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రజలకు సరైనా సాగు నీటి వసతులు లేక పంట భూములు బీళ్లు గా మారుతున్నాయని అన్నారు. గంధ మల్ల,బస్వాపురం ప్రాజెక్టు కు నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అనేక సమస్యలపై రైతాంగాన్ని ఏకం చేసి నిరంతరం పోరాడుతామని తెలిపారు. బొమ్మలరామారం , తుర్కపల్లి , భువనగిరి , బీబీనగర్ మండలాలకు సాగునీరు అందించే శామీర్ పేట జలాశయాన్ని కొండపోచమ్మ నుండి గోదావరి జలాలతో నింపడం ద్వారా రెండు పటలకు నీరు అందుతాయని సూచించారు.జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సరైన వసతులు, వైద్య పరికరాలు, డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఇప్పటికైనా జిల్లావ్యాప్తంగా వైద్య రంగానికి తగిన నిధులు కేటాయించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటల వైద్యం అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ , పీజీ, ఇంజనీరింగ్ కళాశాలలు లేకపోవడంతొ మధ్య తరగతి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిఅన్నారు.దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు పోరాడి సాధించిన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్న ఉపాధి హామీ పనుల్లో కేంద్ర ప్రభుత్వం తన వాటా తగ్గించిందని తెలిపారు. నూతన లేబర్ కోడ్ ద్వారా 8గంటల పని 12 గంటలు చేయడం, నూతన విద్యుత్, విత్తన సవరణ చట్టాల ద్వారా రైతాంగాన్ని, సామాన్యులను నిలువుగా ముంచే బిజెపి పాలనను ఎండగట్టాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని ఈ సమస్యల సాధనకు ఏప్రిల్, మే మాసాల్లో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు పాల్గొన్నారు

# ఈస్ట్ సిటీ లేఔట్‌కు గృహ, విద్యుత్ అనుమతులు ఇవ్వాలి

**బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త :**



బీబీనగర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని ఈస్ట్ సిటీ లేఔట్‌లో గృహ నిర్మాణాలు చేపట్టేందుకు గృహ, విద్యుత్ అనుమతులు కల్పించాలని కోరుతూ బీబీనగర్ ఈస్ట్ సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొలను దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. 1995 డిసెంబర్ 22న నర్నే ఎస్టేట్స్ సంస్థ ఈస్ట్ సిటీ పేరుతో సెక్టర్3లో 110 ఎకరాలు, సెక్టర్4లో 148 ఎకరాల మేర లేఔట్ రూపొందించి గ్రామపంచాయతీ అనుమతి పొందిందని తెలిపారు. లేఔట్‌లో రోడ్లు, విద్యుత్ లైన్లు, పార్క్ స్థలం వదిలి అభివృద్ధి చేయడంతో పాటు 10 శాతం భూమిని 2016 ఫిబ్రవరి 12న గిఫ్ట్!! డీడ్ ద్వారా గ్రామపంచాయతీకి అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ లేఔట్‌లోని ప్లాట్లను ఇండియన్ ఆర్మీలో వివిధ హోదాల్లో పనిచేసిన సైనికులకు విక్రయించారని తెలిపారు. ప్రస్తుతం స్థానికులు ప్లాట్లు కొనుగోలు చేసి గృహ నిర్మాణాలకు సిద్ధమవుతున్నందున గృహ, విద్యుత్ కనెక్షన్‌లకు అవసరమైన అనుమతులు ఇవ్వాలని ఎంపీని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు షేక్ కాజామొయినుద్దీన్, సామల ప్రవీణ్ రెడ్డి, రాజమల్లేష్, తంతరపల్లి ప్రదీప్ గౌడ్, బొమ్మగాని రవితేజ, అమరేందర్ రెడ్డి, ఎర్ర శేఖర్ రెడ్డి, గండు మధు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, బసవయ్య యాదవ్, బాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కందాడి శ్రీధర్ రెడ్డి, లక్ష్మి మ్మరెడ్డి, మీసాల రాములు, దేశం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు, అధికారులు చూపిన ఆదరణను జీవితాంతం

**అధికారుల అండతోనే జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధ్యం**

**భావోద్వేగ వీడ్కోలు సభలో పూర్వ కలెక్టర్ హనుమంతరావు**

**జిల్లా అధికారుల ఆధ్వర్యంలో పూర్వ కలెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా తనకు కలెక్టర్‌గా సేవలందించే అరుదైన అవకాశాన్ని కల్పించిందని, ఈ జిల్లా ప్రజలు తనను కన్న ఊరిలా అక్కున చేర్చుకున్నారని పూర్వ జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. జిల్లా ప్రజలు, అధికారులు చూపిన ఆదరణను జీవితాంతం మరువలేనని ఆయన పేర్కొన్నారు.గురువారం రాత్రి భువనగిరి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారుల ఆధ్వర్యంలో పూర్వ కలెక్టర్ హనుమంతరావుకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు కలిసి ఆయనను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన హనుమంతరావు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక సంవత్సరం నాలుగు నెలల పాటు కలెక్టర్‌గా పనిచేయడం తనకు ఎంతో గౌరవంగా భావిస్తున్నానన్నారు. జిల్లా అభివృద్ధి కోసం అధికారుల సహకారం, కింది స్థాయి సిబ్బంది అంకితభావం ఎంతో కీలకమైందని తెలిపారు.జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం తాను శాయశక్తులా కృషి చేశానని, అందుకు అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయడం



వల్లే అనేక కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తనను కన్న తల్లి లాగా అక్కున చేర్చుకుందని, ఆ ప్రేమను జీవితాంతం మర్చిపోలేనని భావోద్వేగంగా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, ఆర్డీఓలు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, జెడ్పీ సీఈఓ శోభారాణి, డీఆర్ఓ జయమ్మ, డీఆర్డీఓ నాగిరెడ్డి, తెలంగాణ గెజిటెడ్ సంఘాల నాయకులు, ఎంపీడీవోలు, తహసీల్దారులు, టీఎన్జీవో, టీజీవో సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇరాన్ పై, అమెరికా ఇజ్రాయిల్ సంయుక్త సామ్రాజ్యవాద దాడులను ఖండించండి

**సూర్యాపేట టౌన్, మార్చి 06, ప్రభాతవార్త:**



ఇరాన్ పై, అమెరికా ఇజ్రాయిల్ దేశాల సంయుక్త సామ్రాజ్యవాద దాడులను ఖండించాలని ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు, సి.పి.ఐ(ఎం ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ విజ్ఞప్తి చేసినారు. అమెరికన్ సామ్రాజ్యవాద దాడులను నిరసిస్తూ ఈరోజు సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపి అనంతరం ఆయ మాట్లాడుతూ, అరబ్ దేశాలలో ఉన్న ఆయిల్,సహజ వాయువుల దోచుకొనుట కొరకు ట్రంపు కుట్రలు పన్నినారని ఆయన ఆరోపించారు . ఒక కుక్కను చంపాలంటే పిచ్చికుక్క అని ప్రచారం చేయాలని సామెతను ఆధారం చేసుకుని, ట్రంప్ తను ఏ దేశంలో అయితే దోపిడీ చేయాలనుకుంటున్నాడో, ఆ దేశం పై రకరకాల దుర్మార్గపు ప్రచారాలను, తన పెయిడ్ వార్తా సంస్థల ద్వారా ప్రపంచానికి చాటి, ఆ తర్వాత ఆదేశాలపై దాడి చేయడం ట్రంపు కు సహజ అలవాటైపోయిందని ఆయన ఆరోపించారు. వెనుజులపై దాడి చేసిన ఇరాన్ పై దాడి చేసిన తన గోబెల్స్ ప్రచారం ద్వారా ప్రపంచాన్ని నమ్మించి దాడులు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను మరిచిన ట్రంపు కనీసం పాఠశాలలను కూడా వదిలిపెట్టకుండా మిస్సైల్స్ దాడి చేయడం ద్వారా ఒక పాఠశాలలో 185 మంది పిల్లలు అందులో 165 మంది బాలికలు మరణించడం ట్రంపు అరాచకానికి అద్దం పడుతుందని ఆయన అన్నారు. ఇంతటి హేయమైన చర్యలకు,దుర్మార్గాలకు పాల్పడుతున్న అమెరికన్ సామ్రాజ్యవాదులను, ఆయనకు తొత్తులుగా దళారులుగా వ్యవహరిస్తున్న భారత్,ఇజ్రాయిల్ పాలకుల చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ కారింగుల వెంకన్న, కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్ కుమార్, పేర్ల నాగయ్య, గొడ్డలి నరసయ్య,శేషగిరి, భీమనపల్లి ప్రకాష్, నితిన్, నవీన్, నారాయణ,బాలస్వామి,పజ్జూరి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నానో యూరియా నానో డిఏపి వాడకాన్ని అలవాటు చేసుకోవాలి

**కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి**

**మునగాల, మార్చి 6, ప్రభాతవార్త**

:రైతులు నానో యూరియా, నానో డీఏపీ వాడకాన్ని అలవాటు చేసుకోవాలని కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి అన్నారు,అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ (ఆత్మ)పథకంలో భాగంగా శుక్రవారం మునగాల రైతు వేదికలో నానో ఎరువుల వాడకం, ఉపయోగాలకు పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆమెమాట్లాడుతూ నానో డిఏపి అన్ని పంటలకు నత్రజని మరియు భాస్వరం సమర్థవంతంగా అందిస్తుందని,దీని పిచికారి వల్ల పంటలలో నత్రజని , భాస్వరం లోపాలను సరి చేయబడుతుంది అన్నారు,నానో యూరియా పిచికారి చేయడం వల్ల పంటలలో నత్రజని లోపాలను సరిచేస్తు ఎక్కువ పత్రహరితం, మెరుగైన కిరణ జన్య సంయోగ క్రియ సామర్థం, మంచి నాణ్యత, పంట దిగుబడి, సూక్ష్మ పోషకాల సామర్థ్యాన్ని మరియు లభ్యతని పెంచుతుందన్నారు, నానో యూరియా నానో డి ఎ పిఅనుకూలమైన పరిస్థితులలో ఇది 90!! కంటే ఎక్కువ పోషక వినియోగ సామర్థం కలిగి ఉంటుందన్నారు.మామూలు యూరియా, డి ఎ పి బస్తాల కంటే తక్కువ ధరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.రైతులందరూ వచ్చే సీజన్ లో సాంప్రదాయ యూరియా, డిఎపి లతోపాటు పైపాటుగా నానో యూరియా, నానో డీఏపీలను ఉపయోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు, గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఆదర్శ్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇందిరా, ఇఫ్కో కంపెనీ మేనేజర్ వెంకటేష్, ప్రామిసైట్స్ కంపెనీ ప్రతినిధి, కోరమండల్ కంపెనీ ప్రతినిది, మోతే మండల ఏవో అరుణ, నడిగూడెం మండల ఏవో మాల్యూర్, చిలుకూరు మండల ఏవో శ్రీధర్, సాంకేతిక వ్యవసాయ అధికారి దేవ ప్రసాద్, అన్ని మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.



## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో హెల్త్ క్యాంపు

తుర్కపల్లి ,మార్చి 6 ప్రభాత వార్త



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం రాష్ట్ర బాల సంస్థ కార్యక్రమం మొబైల్ హెల్త్ టీం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగులోతు బద్దు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన హెల్త్ మిషన్ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంపు నిర్వహించినట్టు తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ రామకృష్ణ, పిఓ డాక్టర్ వంశీకృష్ణ గైనకాలజిస్ట్ సుప్రియ ఆప్తమాలిస్ట్ డాక్టర్ స్వప్న ,డెంటల్ సర్జన్ డాక్టర్ గాంధీ ,పీడియాట్రిషన్ డాక్టర్ వెంకటేశ్వర్లు పీహెచ్సీ డాక్టర్ రుచిరా రెడ్డి ,డాక్టర్ ప్రశాంత్ డాక్టర్ కవిత ,పిఎంఓ గాయత్రి ,స్పెషల్ ఆఫీసర్ అనిత, ఏఎన్ఎం పులమ్మ ఆశ వర్కర్ బుజ్జి ,ఫార్మసిస్ట్ సంగీత, పాల్గొన్నారు

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల బహుకరణ

తుర్కపల్లి ,మార్చి 6 ప్రభాతవా ర్త



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ యువకుడు సింగబోయిన రమేష్ పరీక్ష ప్యాడులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 14 నుండి జరిగే 10 వ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి 100 ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడులను అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు జింకల అలివేల ఎల్లేష్ యాదవ్ , ఉపాధ్యాయులు వేణు, అశోక్ , సునీత, శిరీష్, భానుమతి, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీపురు పట్టి చెత్తను తొలగించిన తహసిల్దార్, సిబ్బంది

రాజపేట మార్చి 6 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సాయంత్రం తహసిల్దార్ వల్లపు ప్రదీప్ ఆధ్వర్యంలో సిబ్బంది చెత్తను తొలగించి పరిశుభ్రం చేశారు. చీపురు పట్టి కార్యాలయము ఆవరణలోని చెత్తను తొలగించడంతోపాటు, పిచ్చి మొక్కలను తీసివేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వల్లపు ప్రదీప్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింలు, జిపిఓ గణేష్, సుదర్శన్, ఎల్లయ్య, కవిత, ఉపేంద్ర, లక్ష్మి, మహాలక్ష్మి, రాజశేఖర్, శ్రీను, ఆనందు, శ్రీనివాసులు, రాజశేఖర్, స్వామి తదితరులున్నారు.



# మండల కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**మోటకొండూర్, మార్చి 06, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ ను శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా. బంక్ యజమాని, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ డీజిల్ ను అందించాలని తెలిపారు. నూతనంగా సబ్ రిజిస్టర్ తాసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణం జరుగుతున్న పనులను పర్యవేక్షించి కాంట్రాక్టర్లకు డి ఈ కి సబ్ రిజిస్టర్ తహసిల్దార్ భవన నిర్మాణం పనులు త్వరతగతిగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం బుడిగా జంగల కాలనీ లో జంగలలకు సంబంధించిన కార్యాలయాన్ని ప్రారంభించి వారి సమస్యలు తెలుసు కున్నారు. అలాగే బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. అంతరం గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్ర మాన్ని ప్రారంభించి గ్రామంలో స్వచ్ఛత, పరిశుభ్రతతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ మండలాధ్యక్షుడు కానుగు బాలరాజు, మహేందర్ గౌడ్, ఎంపీడీవో ఇందిరా, సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు,గంగపురం మల్లేష్, ఉప సర్పంచ్ వంగాల నికిత మహేందర్ గౌడ్, కంకల ఎలేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, మహిళా మండల అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, బాల్ద వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రజలు భాగస్వాములు కావాలి

**ఆలేరు, మార్చి 6, ప్రభాతవార్త :**

ఆలేరు మున్సిపాలిటీలో చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆలేరు మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు శివాలయం వీధిలో ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ. పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా డ్రైనేజీల శుభ్రత, చెత్త నిర్వహణ, రహదారుల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ, పార్కుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా 99 రోజుల ప్రణాళికలో చేపట్టే కార్యక్రమాల గురించి ప్రజా ప్రతినిధులు, స్థానికులకు వివరించారు.పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి మున్సిపాలిటీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్ లు పాకాల మోనిక, వానరసి మరియమ్మ,యాట శివ, బీజాని కళ్యాణి,పాశికంటి సంపత్, బోట్ల సంపత్, పస్తం ఆంజనేయులు, మల్లెల సరిత, జుకంటి సంపత్, జెట్టా నీరజ, నాయకులు ముద్దికొండ శ్రీకాంత్, తాళ్లపల్లి మహేష్, పోరాల సతీష్, ఎండి సలీం, మేనేజర్ జగన్, మున్సిపల్ సిబ్బంది బాలకుమార్, యాదగిరి, ఆర్ సి లు తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

తుర్కపల్లి ,మార్చి 6 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలోని కూరెళ్ళ పద్మ అశోక్ గౌడ్ నాగాయపల్లి తండలోని ధరావత్ మోనిక ప్రవీణ్ నాయక్ ల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట ఇచ్చిన ప్రకారం లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు, యాట పొట్టేలును అందజేసినట్లు తెలిపారు. పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలని లక్ష్యంతో ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని అన్నారు. ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని, ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం లో నియోజకవర్గంలో 3500 ఇళ్లను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. రెండో విడత లో కూడా ఇండ్లను మంజూరు చేయనున్నట్టు తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇచ్చే బాధ్యత తనదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందజేయనున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన చైతన్య మహేందర్ రెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,సర్పంచులు కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ ,గుండ సిద్దులు, భూక్య రాజారాం నాయక్ , కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ ,గుగులోతు ధూప్ సింగ్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పనిగట్ల సుదర్శన్ గౌడ్ హౌసింగ్ ఏఈ నరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**ఆలేరు, మార్చి 6, ప్రభాతవార్త :**

పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేటలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు బండ్రు నర్సింహులు నూతన గృహప్రవేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల సొంతింటి కలలు నెరవేరుతున్నాయని తెలిపారు. ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతుండటం అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్, కూళ్ల సిద్దులు, సత్తయ్య, పర్శి నరేశ్, పవన్,వస్పరి బాలనర్సయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# అరకొర జీతాలకి వృత్తి పన్నులా...!

## తక్షణమే జి.ఓ.ని వెనక్కి తీసుకోవాలి....టీపీటీఎఫ్.

**దేవరకొండ, మార్చి ౦6,ప్రభాత వార్త :** ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకి సిబ్బందికి వృత్తి పన్నులు వసూలు చేయాలని తెలంగాణ పాఠశాలల విద్యాశాఖ ఆదేశించడం విడ్డురంగా ఉందని బేషరతుగా ఈ ఆదేశాలను ఉపసంహరించుకోవాలని లేకుంటే ప్రైవేట్ టీచర్లు ఏకమై పన్ను వ్యతిరేక మరియు ప్రభుత్వ పనితీరును తీవ్రంగా ప్రతిఘటిస్తామని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు యం.డి. రంజాన్ బేగ్ ఒక ప్రకటన లో తెలియజేశారు. ప్రైవేట్ ఉపాధ్యాయులని కానీ సిబ్బందిని కానీ ఎప్పుడూ పట్టించుకోని ప్రభుత్వం వారి కి పి. ఎఫ్.విషయం లో,హెల్త్ కార్డు విషయం లో, పని వేళల విషయంలో గాని ఎప్పుడూ పట్టించుకోలేదు. భయానక కోవిడ్ కాలం లో తీవ్రంగా ఉద్యమిస్తే నే రెండు నెలలు రేషన్ బియ్యం ఒక నెల 2000 లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు.ఆ రెండు సంవత్సరాలు ప్రైవేట్ టీచర్లు ఎంత దయనీయంగా బతుకులు వెళ్ళదీశారు.వారిని నాడు ఆదుకోని నాటి పాలకులు మాట అటువుంచితే ఇప్పటి పాలకులు టీచర్ల సంక్షేమమ్ గాలికి వదిలి వృత్తిపన్ను కట్టమనడం దుర్మార్గమైనది అని తీవ్రంగా ఖండించారు. ఈ ప్రకటనలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లచ్చిరామ్,ఉపాధ్యక్షులు బొడ్డు వెంకటరమణ,అన్వర్, మెరుగు శ్రీను, రవి నాయక్, వెంకట్రాములు, ఏడుకొండలు నవీన్ నాయక్,విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి..

## ఎంపీడీవో ఎల్.చంద్రమోళి, తాసిల్దార్ జయశ్రీ



**పెద్ద అడిశర్లపల్లి,మార్చి ౦6, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రాణాళికలో భాగంగా పిఏపల్లి మండలంలోని అధి కారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ఉంటు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎల్.చంద్రమోళి, తాసిల్దార్ జయశ్రీ అన్నారు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మొదటి రోజులో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రతను నిర్వహించారు, మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి, పాలక వర్గం కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికను మండల పరిధిలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.మండలంలోని అన్ని గ్రామపరిధిలోని అన్ని వార్డుల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహనా కల్పించి క్లిన్ అండ్ క్లియర్ గా మండలన్ని మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్షిత,ఉప సర్పంచ్ కట్టెబోయిన వెంకటయ్య, వార్డు మెంబర్లు నారాయణదాసు వెంకటయ్య, పేర్ల నాగేంద్రబాబు,చల్ల పద్మ,జానపాటి రేణుక, పోతెం భాగ్యమ్మ, ధర్మపురం బిక్షమయ్య, కాంశెట్టి అనూష,పీల్డ్ అసిస్టెంట్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు,

# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు



**చండూరు,మార్చి6,ప్రభాతవార్త:** .చండూరు మున్సిపల్‌లో గల 6వ వార్డు,3వ వార్డు,9వవార్డులలో నీటి సమస్య ఉన్నందున వేసవి కాలములో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా కొత్త బోర్లు వేయించారు.అందులో భాగంగా శుక్రవారం కొత్త బోర్లను ప్రజలు వాడుకోవడానికి అందుబాటులో తీసుకువచ్చారు.ఈ కార్యక్రమములో చండూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ,మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం,కౌన్సిల్ సభ్యులు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,బుషిపాక వాసు,సామ సుజాత యాదవరెడ్డి, జెల్ల ధనమ్మ శీను, కోన్రెడ్డి మధు,కోడి సుష్మవెంకన్న,కలిమికొండ పారిజాత జనార్ధన్,కటకం రమేష్,కల్లెట్ల మారయ్య పాల్గొన్నారు.

# మహిళా మణుల స్ఫూర్తి గాథలను విద్యార్థులు ప్రేరణగా తీసుకోవాలి

## మహిళా దినోత్సవ వేడుకల్లో ఎం జి యు వి సి



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చ్ ౦6** ఎం జి యు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ భారత మహిళ అనేక సవాళ్లను ఎదుర్కొంటూ పురోగతి సాధించడం సుస్పష్టంగా కనబడుతుందన్నారు. సమాజంలో భిన్న పాత్రలను సమర్థవంతంగా పోషిస్తూ దేశ సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్న మహిళలు సర్వదా ఆరాధనీయమన్నారు. అసాధారణమైన విజయాలను సాధిస్తున్న మహిళలు ఉజ్వల భారత భవిష్యత్తుకు వాగ్దానంగా కీర్తించారు. నారీ మణుల స్ఫూర్తి గాథలను విద్యార్థులు ప్రేరణగా స్వీకరించి క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం విశిష్ట అతిథి ఆచార్య పద్మజ మాట్లాడుతూ మహిళ సాధికారతకు మద్దతుగా నిలవడం సామాజిక అవసరం మరియు బాధ్యతగా పేర్కొన్నారు. కుటుంబాలు, సంస్థలు, సమాజ పురోగతిలో మహిళల గణనీయమైన పాత్రను పోషిస్తూ పురోగతికి మూలంగా స్త్రీల పాత్రను కొనియాడారు. అనంతరం మహిళ భద్రత శ్రేయస్సు పట్ల దృష్టి సారించాలని ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్ అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాల నుండి తమను తాను రక్షించుకుంటూ బాధ్యతాయుతమైన ప్రవర్తన ద్వారా ఇతరులకు మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. ఉన్నత విద్యావంతులుగా సమాజంలోని అపసవ్య పోకడలైన మాదకద్రవ్యాలు సైబర్ క్రైమ్ హింసకు వ్యతిరేకంగా సమాజంలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. అనంతరం మహిళ విద్యార్థులకు వ్యాసరచన వకృత్వం పోస్టర్ మరియు పాటల పోటీలను నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ఇంటర్నల్ సెల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమానికి సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వసంత అధ్యక్షత వహించగా, ఆచార్య రేఖ స్వాగతోపన్యాసం చేశారు . ఈ కార్యక్రమంలో ఆచార్య శ్రీలక్ష్మి , డా లక్ష్మీ ప్రభ, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణ అందరి బాధ్యత

## కట్టంగూర్ యస్.ఐ. మునుగోటి రవీందర్




**కట్టంగూర్, మార్చి 6, ప్రభాతవార్త,** మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్ర భావాలపై యువత, విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రం లోని జడ్పీ హైస్కూల్లో ప్రజా పాలన ప్రగతిప్రాణాలిక కార్య క్రమంలో భాగంగా యాంటీ డ్రగ్స్ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సై రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకుండా డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలను వారికి అవగాహన కలిగించాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రగ్స్‌ను అరికట్టేందుకు పోలీసులకు సహకారం అందించాలన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా పై ఎటువంటి సమాచారం తెలిసినా డయల్ 100, 1908 ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

## తహసీల్దార్ కార్యాలయంలో పరిశుభ్రత కార్యక్రమం



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి ౦6** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నార్కెట్‌పల్లి తహసీల్దార్ కార్యా లయ ప్రాంగణంలో శుక్రవారం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, జీపీఓలు కలిసి కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ కే . వి . తరుణ్ తో పాటు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నార్కెట్‌పల్లిలో మహిళ మృతి..

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి ౦6** నార్కెట్‌పల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన జాలా హేమలత అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఆమె పార్థివ దేహానికి మాజీ జెడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 8వ వార్డు సభ్యులు మేడబోయిన రాంబాబు, ఇట్టబోయిన మహేష్, 7వ వార్డు సభ్యులు జిల్లా మహేష్, 9వ వార్డు సభ్యులు నడింపల్లి నరేష్, నడింపల్లి మహేష్, తేలకలపల్లి నాగరాజు, ఎస్‌కే జానీ, మేడబోయిన శంకర్, చాపల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# నార్కెట్‌పల్లిలో ట్రాక్టర్ టిల్లర్ షాప్ ప్రారంభం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 06



నార్కెట్‌పల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ ట్రాక్టర్ టిల్లర్ షాప్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్రాలు సులభంగా అందుబాటులోకి రావడం వల్ల వ్యవసాయ పనులు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. ఇటువంటి వ్యవసాయ పరికరాల దుకాణాలు గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిగూడెంలో ఎస్సీ స్మశాన వాటిక వద్ద గదుల నిర్మాణానికి తీర్మానం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి ౦6** ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీలో ఎస్సీ స్మశాన వాటిక సమీపంలో, శేరుబాయిగూడెం రోడ్డుకు ఆనుకుని స్నానాల గదులు నిర్మించేందుకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్లం దుల లింగస్వామి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్‌తో పాటు గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి కోసం అవసరమైన పనులను ప్రాధాన్యతతో చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు.